Reg. No. 757

అభినవసరస్వతి

[మాసపత్రిక]

నాగరఖండ స్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.
గుంటూరు.

సంపుటము 30	1939 సం॥ మార్చి నెల	సంచిక 12

విషయములు.

చందానిర్ణయము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 8 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravyavaharam
e.c., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకరభారతీస్వాములవారు, హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు, అభినవోద్దండ విద్యానృసింహాభారతీ స్వాములవారు, పుష్పగిరి

3 ఇనిగెల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు – ఆత్మకూరు.

౪ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౫ ఆర్. రామారెడ్డిగారు, దైవముదిన్నె.

౬ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు, రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము.

౭ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౮ రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

పో ష కు లు.

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ లింగాల రంగారెడ్డి దేశముఖుగారు, గణపురము.

3 రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు జమీందారుగారు - దేవిడి

౪ రాణి వెంకటలక్ష్మి వెంకయాంబరావుగారు – మీర్జాపురము, ఎస్టేటు.

౫ రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సర్కిలినస్పెక్టరు, గూడూరు

౬ కొండ్రు వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౭ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇసునూరు.

అభినవసరస్వతి.

సంపుటము 30 | శ్రీబహుధాన్య సంవత్సరము ఫాల్గునమాసము | సం... ౧౨

—♦ కృతివిమర్శము ♦—

విప్రకులదర్పణము - ఇయ్యది యాంధ్రబ్రాహ్మణకుటుంబచరిత్రము. ప్రథమభాగము. గ్రంథకర్త మత్తిరాజు సీతారామయ్యగారు. కంతేరు. పెనుగొండపోష్టు, పశ్చిమగోదావరిజిల్లా - దీని వెల 1-4-0; పోష్టుఖర్చు 0-8-0. ఈగ్రంథమునకుఁ బెట్టిన దర్పణాభిధానము తద్దయు సార్థకము. ఈదర్పణములో బ్రాహ్మణకుటుంబచరిత్రలు చాలఁ జక్కఁగాఁ గనఁబడఁగలవు. గ్రంథకర్తలగు సీతారామయ్యగారు 40ఏండ్లకుఁ బూర్వము దేశోపకారియను పత్రిక నడిపియున్నవారు. కనుకనే మహాకష్టసాధ్యముగు నీచరిత్ర వ్రాయుటకుఁ దలపెట్టిరి. ఈప్రథమభాగమున 88బ్రాహ్మణకుటుంబముల చరిత్రలు ప్రకటింపఁబడినవి. అందు సుమారు 8పాళ్ళు నియోగులనియు నొక్కపాలు వైదిక మాధ్వ వైష్ణవ నందవరీక యాజ్ఞవల్క్యయాదులనియు నైయున్నవి. అక్కినప్రెగడవారు వగ్యూవారు నచ్చుతునివారు వని విషయసూచికయున్నట్లే కుటుంబచరిత్రగూడ నకారాదిగా నుండినఁ జాతకులకుఁ దెలిసికొనఁ జాల సుకరముగా నుండెడిది కాని సీతారామయ్యగారికి గ్రంథము ప్రారంభించునప్పటి కీయూహ కలుగకపోవచ్చును. ఈసీతారామయ్యగారీకుటుంబముఁ జరిత్ర వ్రాయునప్పు డాకుటుంబికుల యింటిపేరు నివాసస్థలము గోత్రము సూత్రము ప్రవరము న్నగు ననేకాంశములు వివరించి స్వకుటుంబచరిత్ర సరిగాఁ దెలిసినవారికిని దెలియనివారికిని నానందముకలిగించుటయే కాక వర్తమానులకంటెను భవిష్యత్పురుషులకుఁ బరమోపకారము గావించిరని యెంచవచ్చును. ఇది పెక్కుగ్రంథములు శాసనములు పెద్దయుం బ్రొద్దు శోధించి చేసినపనికాని సామాన్యము కాదు. ఈగ్రంథమునఁ గలది యొక యాంధ్రబ్రాహ్మణకుటుంబచరిత్రమే కాదు. ఆంధ్రసంస్కృతికవుల చరిత్రగూడ. ఒక్కొక్క కుటుంబముఁ జరిత్ర మొదటినుండియు వ్రాసికొనుచు రానం దెందరెందఱో మహాకవులు బయలుదేఱుచున్నారు.

ఈభాగమునఁ బ్రకటింపఁబడిన 88బ్రాహ్మణకుటుంబములలో సుప్రసిద్ధవారను వేఁగినాటి వైదికు లొకరు. వీరిపుడు కృష్ణాజిల్లా గుడివాడలోను గోదావరిజిల్లా, అమలాపురముతాలూకా ముంగొండాగ్రహారములోను గుంటూరుజిల్లా బాపట్లతాలూకా దండమూడిలోను నుండుచున్నారఁట. జగన్నాథపండితులు ముందు ముంగొండనుండినవాఁడేయఁట. ఈయన తండ్రియగు పేరుభట్లవద్దనే సకలశాస్త్రములను జదివి కర్ణాటకరాజ్యాధిపతులయొద్దను ననంతరము జయపురసంస్థానమందును విద్వ

ఢిల్లీ చక్రవర్తుల యాస్థానమునను జేరి యగ్బరుచక్రవర్తి కొమార్తెయగు లవంగిని బెండ్లాడి భామినీవిలాసము, అసఫావిలాసము, జగదాభరణము, ప్రాణాభరణము, కరుణాలహరి, గంగాలహరి, సుధాలహరి, లక్ష్మీలహరి మొదలగు చక్కని గ్రంథములు సంస్కృతమున సలుపుటయేకాక యప్పయదీక్షితులుమున్నగువారి గ్రంథములపై ఖండనలుగూడ వ్రాసి బహుజనవంద్యుఁడై వెలయుట ఢిల్లీపాదుషాయగు షాజహానువల్ల నుండి పండితరాయలను బిరుదును గాంచుట క్రీ॥శ॥ 1660 ప్రాంతమునఁ గాశీపట్టణమునఁ గాయము విడుచుట మున్నగు చరిత్ర మిందు సంగ్రహముగాఁ బ్రచురింపఁబడినది. ఇట్లిందు వ్రాయఁబడిన 88 కుటుంబచరిత్రలలో నేతద్గ్రంథకర్తలగు సత్తిరాజు సీతారామయ్యగారి కుటుంబచరిత్రగూడ నొకటి. వీరును నియోగులు. వీరి మాత్రము పశ్చిమగోదావరిజిల్లా కంతేరుగ్రామమం దున్నను గొందఱు సత్తిరాజువారు జుత్తిగలో నుండిరి కాఁబోలు నటఁ బూర్వులగు సత్తిరాజు పరమేశముగారి చేతను మద్దుధరాయుఁడుగారి చేతను నిర్మింపఁబడిన దుర్గాసుబ్రహ్మణ్యేశ్వరాలయములు ప్రస్తుతము కేవలస్తూపములుగా నుండియుండ నీసీతారామయ్యగారి తండ్రి రామన్నగారిచే శిఖరప్రతిష్ఠలు చేయఁబడినట్లును నీయన చేయునిరతాన్నప్రదానముచే నన్నపుఁ మున్నగారనియే పేరువచ్చినట్లును నీయన భార్య సీతమ్మగారుకూడ రాత్రి 10 గంటలకు దీపము చేతఁబూని వీధియరుఁగులపై నిద్రించుచున్న బాటసారులను లేపి బలవంతపెట్టి యన్నము తినిపించినట్లును దమ యన్న వెంకటసుబ్బారాయుఁడుగారిచేఁ జుత్తిలోఁ బ్రతిష్ఠింపఁబడిన కాలభైరవునికి మరల నీసీతారామయ్యగారు 7-5-1924 ఆలయాదికము బాగుచేయించి జీర్ణోద్ధారము చేసినట్లును నీసత్తిరాజువారి చరిత్ర తెలుపుచున్నది.

ఈసత్తిరాజువారిలో విశేష కర్మిష్ఠులు జ్యోతిషికులుఁ బండితులుఁ గలరుఁట. ఇట్టిసద్వంశమునఁబుట్టిన యీసీతారామయ్యగారిచే వ్రాయఁబడిన యీ విప్రకులదర్పణముపై నే నభిప్రాయ మీఁదలఁచి పుస్తకము చేతఁబట్టిన దాది 808 పుటలు ముగియఁజదువువఱకును రెండవపని తోఁచకేదనుటకంటె దీని యుపయోగమును మాధుర్యమును వేఱుగా వ్రాయఁజాలను. యాజ్ఞవల్క్యులైన చిత్రకవివారి చరిత్రగూడ నిందుఁ జెప్పఁబడియున్నది. వారిలోఁ బెద్దన్నయను నాయనయుఁ దత్పుత్రుఁ డనంతయ్యయుఁ దత్పుత్రుఁడు రమణయ్యయుఁ గ్రమముగాఁ గవులై కొన్ని గ్రంథములు రచించిన ట్లిందు రమణకవి తన సాంబవిలాసమునఁ దన్నుఁగూర్చి యొకచో యనినట్లు చెప్పికొనిన

సీ. సర్వలక్షణసారసంగ్రహం బొనరించి
తనరె మీతాత పెద్దనకవీంద్రుఁ
డల హరిశ్చంద్రనలాధీశసత్కథా
శ్లేషసత్కృతికిఁ బ్రసిద్ధిగాఁగ
కవిహితంబైన వ్యాఖ్యానంబు నొనరించి

మఱియు నిందుమతీసుపరిణయంబు
మొదలైనసత్కావ్యములు చేసి రహిఁ గాంచె
నరయ మీతండ్రి యనంతసుకవి.
చిత్రకవిమంజులాహ్వయక్షీరవార్ధి
చంద్రమూర్తివి సద్బుద్ధిశాలి వీవు.
రమణసత్కవి! నీ వానర్వంగఁబూను
కృతివతంసంబు నతని కంకిత మొనర్పు.

అనుపద్యములవలనఁ దెలియవచ్చెడిని. ఈయన క్రీ॥శ॥1650 ప్రాంతమువాఁడు. ఆరామద్రావిడులైన బంకుపల్లెవారి చరిత్రము నిందుఁ బ్రకటీకృతము. కౌశికం తము గణపతిశాస్త్రిగారితోఁ పాటు రిఫార్మరులలోఁ గలసి దేశోద్ధారమునకుఁ బాటుపడు మల్లయ్యశాస్త్రిగా రితద్వంశజులే యఁట. వీరిది యుర్లామఁట. అయినవదవ పదువడికూడ వచ్చినదఁట. బాలికా వివాహనిషేధమునుగూర్చియు నస్పృశ్యతా నివారణమునుగూర్చియు నాంధ్రప్రాంతములఁ బ్రచారము చేయుటయే కాక యక్షతా పునర్వివాహ మశాస్త్రీయము కాదని దేశమున కుదాహరణముగా నట్టి వివాహ మొకటి తమయింటనే చేసిరనియు బాలికావివాహ నిషేధాస్పృశ్యతానివారణ వివాహతత్త్వములనుగూర్చి గ్రంథములు రచించి ముద్రింపింపనుగూడ ముద్రింపించిరనియు వీరిచరిత్ర మిందు విపులీకరించి వ్రాయఁబడియున్నది. ఎలకూచివారి చరిత్రయు నిందుఁ బొందుపఱుపఁబడినది. క్రీ॥ శ॥ 1700 పండ్లనాఁటివాఁడైన బాలసరస్వతి పద్యములు ప్రకటీకృతములు. అందలి.

సీ. కవిసమీహిత రంగకౌముదీనామ నా
టకవిధానప్రతిష్ఠాఘనుండ
సారసారస్య సచ్చంద్రికాపరిణయ
ప్రముఖ శతాగ్రప్రబంధకర్త
ఆంధ్రచింతామణీ వ్యాఖ్యాన భాషావి
వరణాది బహుతంత్రకరణచణుఁడ
వేదశాస్త్రపురాణ వివిధసంగీత సా
హిత్యాది విద్యోపబృంహణుండ
అనఘకౌండిన్యగోత్రుండ హరిపదాబ్జ
భక్తిశీలుఁడ నెలకూచిభైరవార్య
కృష్ణదేవుతనూజుఁడ నేవిచిత్ర
కావ్య మొకటి నిర్మింపఁగాఁ దొడంగి

అను పద్య మీయన ఘనపాండిత్యము గనఁబఱచెడిని. ఇట్టికవి యీయనయే కాక యీయన సోదరుఁడుకూడ నాదిత్యపురాణము నాంధ్రీకరించెనఁట. దీనఁ బ్రచురింపఁబడినవానిలో మండపాకవారి చరిత్ర యొకటి. వారిలోఁ బార్వతీశ్వరశాస్త్రులుగారు బహుగ్రంథప్రణేతలు. వీరి జన్మస్థానము విశాఖపట్టణమండలములోని పాలతేరు. బొబ్బిలిసంస్థానపండితులు. ఇప్పటికి 100సం॥ల పైనఁ బుట్టి షష్టిసం॥లు సజీవులై చాలమందిచేఁ జదివించి సత్కవులఁ జేసినవారు. వీరి రాధాకృష్ణసంవాదమునఁ దమ్మునకు సంబోధించి యున్నటుల నుండు

సీ. శ్రీవిరాజిలు నుభయభాషామిశ్రసత్కృతుల్
 తద్దులెన్న మదంకితములు చేసి
యశము గాంచిన పేరయమనీషిమణికిఁ బౌ
 త్రత్వంబు గార్తికవ్రతమహాత్మ్య
శివమహాత్మ్యాద్యనేకవిధప్రబంధంబు
 లొనరించి సత్కవి వినుతి గనిన
పారశరసగోత్రపావనుండగు మండ
 పాక కామేశ్వరపండితునకు
మహిత పుత్రత్వమును గాంచి బహువిచిత్ర
చిత్రకృతిముఖ్య సత్కృతుల్ చెప్పి మెప్పు
వడసితివిశద కులకీర్తి వర్ధిలంగ
సరసగుణసాంద్ర! పార్వతీశ్వరకవీంద్ర!

అను పద్యమును బట్టి యీయనయే కాక యీయన తండ్రితాతలుగూడ దండి కవులని తలంపవలె. తండ్రితాతలే కాదు. తనయులగు కామశాస్త్రియు రామశాస్త్రియును గవులై గ్రంథముల రచించిరఁట. కనుపర్తివారి చరిత్రయు నిందుఘనముగా విలిఖింపఁబడినది. కవిరాజమనోరంజన కైవల్యనవనీతాది గ్రంథకర్తలగు నబ్బయామాత్య విద్యానందనాథు లాయన్వయంబున నావిర్భవించినవారే. విద్యానందనాథులు పెంచుకొన్నవారు మన మార్కండేయశర్మగారు. కస్తూరివారును బ్రస్తుతగ్రంథమునఁ బరికీర్తితులు. రాజమహేంద్రవర సర్వకళాశాలలో సంస్కృతపండితులుగా నుండిన శివశంకరశాస్త్రిగారు కస్తూరివంశజులే. వీరు వేదాంతడిండిమము విగ్రహారాధనస్థాపన మన్నగు విశేషగ్రంథముల విరచించి మహామహోపాధ్యాయబిరుద మందిన మనీషివరులు. నియోగులలో నింతవిద్వాంసులు నిరీక్షింపఁబడరు. గోపరాజువారి చరితము నిందు గొప్పగా వర్ణితము. ఆంధ్రదేశములోని యనేకశాఖల బ్రాహ్మణులకు జీవనాధారముగాఁ గరణికములు కల్పించి తరతరములనుండి ప్రస్తుతింపఁబడుచున్న మహాపురుషుఁడు మృతజీవుఁడు స్వకులాభిమాని రామప్రధాని

యీగోపరాజువంశమున జనించినవాఁడే. మాన్యులైన మానూరివారి చరిత్రయు దీనమంచిగా లిఖింపఁబడియెను. వీరు జమీందారులు. 1788 సెప్టంబరులోఁ బ్రభువులై యీదేశమును స్వాధీనముచేసికొనిన యీస్టిండియాకంపెనీవారు సామంతులకు జమీనులుపంచుటలోఁ గొండవీటిసీమ వీరికిఁ గుదురుపడియెను. చిలకలూరుపేటలో నిలిచిపోయిరి. నరసన్నారావుగారు కొంతకాలమును వీరి తమ్ములు వేంకటకృష్ణయ్యగారు కొంతకాలమును 1812వఱకుఁ బరిపాలించిరి. అటుతరువాత నాకుటుంబమువారలు పెన్సనుదారులే యైపోయిరి. కామరాజువారి గాథయును గ్రంథాంతమున గానము చేయఁబడియెను.

గుంటూరులో బహుకాలము పబ్లికుప్రాసిక్యూటరై ప్రఖ్యాతము నొందుచున్న మన్నారు కృష్ణారావుగారు మన కామరాజువారే. నిత్యకర్మానుష్ఠానపరులై నియోగిసభలు జరిపించి స్వశాఖీయులఁ జాలమంది షట్కర్మరతులఁ జలిపిన కోటీశ్వరశర్మ దీక్షితులుగా కేతక్కలసంభూతులే వీరు స్వధర్మప్రకాశినీపత్రికను జాలకాలము సాఁగించిరి. కొండవీటిదండకవిలె కొండవీటిసామ్రాజ్యము మున్నగు పెన్నియో చరిత్రలను శాసనములను బ్రభుత్వమువారియొక్కయుఁ బరులయొక్కయు భాండాగారములలోఁగల ప్రాచ్యలిఖితపుస్తకములను బ్రబంధములను బరిశోధించి పండితులును గవులును నగు పలుమందికిఁ బ్రథనమైన బ్రాహ్మణకుటుంబముల సాత్మనిర్మితైతద్దర్పణము దగకులించిన సత్తిరాజు సీతారామయ్యగారు సర్వవిధములను సంస్తవనీయులనుటకు సందియము లేదు. ఇయ్యది యొక్కయాంధ్రబ్రాహ్మణకుటుంబచరిత్రమే కాదు. ఆంధ్రసంస్కృతకవుల చరిత్రగూడ. వేయేల? ఆంధ్రదేశచరిత్రయని చెప్పుటగూడ నతిశయోక్తి కాదు. సమకాలికులు విమర్శించునట్లు సత్యదూరము గావింపక యెవరిచరిత్ర వారే వ్రాసియుంచుటయెంతయు సమంజసము, ఎన్నింటికో యుపయోగము. భావి స్వవంశజులకు బహూపకారము. కాని యియ్యది యందఱకు నభిరుచింపకో యశక్తతనో యుంతట నట్లగుట యనవలోక్యమానము. అట్టిచో నవనీసురులమైన మన యందఱ చరిత్రమును వ్రాయఁదలపెట్టిన యాసీతారామయ్యగారి శాస్త్రియగోత్రనామాదులం దెలిపి యారబ్ధకార్యపూరణ చేయించుట యశస్కరము. స్వోపకారకము. కావున ధీవిశాలురగు భూవిబుధు లెల్లరును దిగువ పదిప్రశ్నలకును బ్రత్యుత్తర మొసంగుటకుఁ బ్రార్థ్యమానులు. పశ్చిమగోదావరిజిల్లా, పెనుగొండపోష్టు కంతేరులో సత్తిరాజు సీతారామయ్యగారి కిచ్చునదియని సరిగా విలిఖింపవలెను.

ప్రశ్నలు

1. మీ శాఖకుఁ జేరిన బ్రాహ్మణులు ?
2. ఏ వేదము ననుసరించుచున్నారు?
3. సూత్ర మెయ్యది ?
4. గోత్ర మేమి ?
5. ప్రవర యెట్లు చెప్పికొనుచున్నారు?

6. మీయింటిపేరేమి? పూర్వమింకొకయింటిపేరుండి తరువాత మారినదా? మారినచోఁ గారణమేమి?
7. మీయింటిపేరుగలవారిలో మీగోత్రము లేక భిన్నగోత్రముగలవారుండిరా? ఉండిన వారెచటనున్నారు?
8. మీకుటుంబమువారి మూలపురుషుని నివాసమెక్కడ? మీయింటిపేరుగలవారిప్పుడే యేతాలూకాలలోని యేయే గ్రామములలో నుండుచున్నారు?
9 మీకుటుంబమువారు మొదటినుండి యేయేకుటుంబములవారితో సంబంధములు చేయుచున్నారు? వారిగోత్రములేవి? వారు నివసించుగ్రామముల పేరులేమి?
10. మీకుటుంబమువారిలోఁ బ్రఖ్యాతపురుషులు విద్వత్కవులు దాతలుఁ గర్మిష్ఠులు నున్నారా? ఉన్నచో వారిచరిత్ర సంగ్రహమేమి? వారు రచించినగ్రంథములేవి? చేసిన ధర్మకార్యము లెయ్యవి? వారికిఁగల బిరుదులున్నచో నవి యేవి? ఇప్పటివారిలో పెద్దఁదగినవారున్నారా? వారిపేరులేవి? స్పష్టమైన వారి చరిత్ర యెయ్యది?

ఈచరిత్ర గ్రాంథికభాషలోనే వ్రాయఁబడియున్నది. కాని కలవు కొన్ని స్ఖాలిత్యములు. వ్యాకరణసాధువుగూడ నైయున్న వన్నె యింకను వచ్చును.

—♦ మతవిరుద్ధశాసనముల నాఁపుటకఖండనారాయణ కీర్తనము ♦—

(15-2-1939 లక్నో)

యునైటెడ్ ప్రావిన్సులో సీతాపూరుజిల్లా నింసార్ గ్రామమున దశాశ్వమేధఘట్టములో శ్రీనివాసాచార్యజీయను వారఖండనారాయణకీర్తనము నాద్యయుతముగఁ బ్రారంభించినారు. వివిధరాష్ట్రశాసనసభలలోను కేంద్రశాసనసభలోను నిదివఱకుఁ జేయఁబడినట్టియు నిఁకఁ జేయఁబోవునట్టియు మతవిరుద్ధశాసనముల నాక్షేపించుటకును నాఁపుటకును వారఖండనారాయణసంకీర్తనమును బ్రారంభించినారని తెలియుచున్నది. మొదటి 6సంll సంకీర్తనము ప్రతిదినము 24 గంటలకాలమును దర్వాతి 6సంllలు ప్రతిదినము పగలుమాత్రము జరుగును. ఈశ్రీనివాసాచార్యజీ యిదివఱలో 12వత్సరము లొకగుహలో నేకాంతముగఁ దపస్సు చేసియున్నారు. గుహనుండి బైటికివచ్చి వివిధశాసనసభలలో నంగీకృతమైన మతవిరుద్ధశాసనములను బ్రజలలో నానాఁటికిఁ బ్రబలుచున్న మతవిరుద్ధభావములను నాచారములను విని యీయఖండనారాయణకీర్తనమును బ్రారంభించిరి.

—♦ తోచినట్లు ♦—

(6—2—1939 దివ్యవాణి)

పూజ్యులయిన యున్నవ లక్ష్మీనారాయణగారొక్కడో యుపన్యాసములో శ్రీశంకరాచార్యులు వేదాలకు నుపనిషత్తులకు నపార్థము వ్రాసినాఁడని యన్నారఁట. అందుకుఁగాను శాస్త్రిగారఁట యెవరో యథార్థము వ్రాయలేదు స

గానే వ్రాసినాఁడని చూపుచు ఆంధ్రపత్రికలో 4 కాలాల వ్యాసము వ్రాసినాఁడు. శాస్త్రిగారు శంకరుల నంతసమర్థించుకొనలేని యపండితులని తలఁచి యింత దీర్ఘవ్యాసము వ్రాసినారా? లేకపోతే, పాప మింతశ్రమ యెందుకు? ఆచో టడ్వర్టయిజుమెంట్లు కుపయోగించుకొన్నఁ బత్రికవాండ్రకు డబ్బైనను వచ్చెడిది. తాను శ్రమపడినాఁడు. పత్రికవాండ్రను నష్టపఱచినాఁడు. శంకరుఁడు పుట్టినది యిప్పటికి కట్టిగా నిన్ని సం॥ రాలని చెప్పలేము కాని దాదాపు 1800 ఏండ్లకుఁ దక్కువకాలేదు. ఆయన యుపనిషత్తుల కర్థాలు వ్రాసినతర్వాత రామానుజులు మధ్వాచార్యులవారు నింకను నితరులు నింకను పాశ్చాత్యపండితులుకూడ వ్రాసినారు. ఎన్ని యర్థాలు తరువాత వ్రాసినను శంకరులువ్రాసినయర్థాలకుఁ బ్రచారము లేకపోలేదు. ఆయర్థాలమీఁదనే సర్ రాధాకృష్ణన్‌గారు తమ గ్రంథాల నాధారపఱచినదియుఁ బాశ్చాత్యుల కాశ్చర్యము గొల్పినదియు. ఇట్లుండఁగా నసలుశంకరులు వ్రాసినభాష్యమును మాతృకలోఁ దనంతటఁ దాను జదువఁగల సంస్కృతపాండిత్యములేని లక్ష్మీనారాయణగారు శంకరులమీఁదికి దండెత్తినందుకు శాస్త్రిగా రింత సిరా యిన్ని కాగితాలు వ్యర్థము చేయుట చాల హాస్యాస్పదము. తమ రేవో మాలపల్లివంటి పుస్తకాలు వ్రాసికొనుచు రాజకీయములోఁగూడఁ బాల్గొనకుండఁ జేయుచున్న నిరాడంబరజీవితము నేదోవిధముగా నా శారదానికేతనానకు వినియోగించకుండ ననవసరముగా నచుంబితవిషయాలలోఁ బ్రవేశించి పత్రికత్రివతారమును దాల్చవద్దని సవినయముగా లక్ష్మీనారాయణగారిని బ్రార్థించుచున్నాము. లేకపోతే, ఏదో యర్థాన్నము తిని బాధపడి జైలునివాసము చేసి సంపాదించుకొన్న కీర్తి కొంచెము దీనితో నంతరించును.

ఇటీవల నిండియా గవర్నమెంటువారు రైలు ప్రయాణికులకు సౌకర్యాలు కలుగఁజేయవలెనని రైల్వేకంపెనీల కన్నిటికిని సలహాయిచ్చినారు. దానిలోఁ బ్రయాణికుల నవినీతితోఁ జూడవద్దని యొకటి. ఇంగ్లండుదేశమునుంచి యుద్యోగరీతిని నాలుగురాళ్ళు పోగుచేసికొని పోదమని వచ్చిన ప్రతిదొరగాడును నిండియా తన తాత సొమ్మని గర్వపడును. అట్లే రైల్వే యూనిఫారము వేసికొన్న పోర్టరుదగ్గఱనుంచి స్టేషను సూపరింటెండెంటుదాఁక రైలు తమ పిత్రార్జితమని యూహ. సర్కారుద్యోగస్థులు దేశసేవకులనియుఁ బోలీసుశాఖ ప్రజలసౌకర్యముకొఱకుఁ బుట్టినదనియు నీమొదలయిన భావాలింకను నీదేశములో రూఢము కాలేదు. కాంగ్రెసు ప్రభుత్వము వచ్చిన తర్వాత నీదేశము భూలోకస్వర్గము కాఁగలదని చాలమంది యాశ పెట్టుకొన్నారు. ఇప్పుడిప్పుడే యేమియు భేదములు గలుగలేదని కనులు తెఱచుచున్నారు. మంత్రులయొక్కయు నాంధ్ర కార్యదర్శులయొక్కయు సంచారాలు చాల నెక్కువైపోయినవి. వీం డ్రింకను గొప్పక్లాసులలోఁ బ్రయాణము చేయుట లేదు కాని లేకపోతే, టికెటు లిప్పటికిఁ జాల హెచ్చుతము లయ్యేడివి. ఇతరసౌకర్యాలన్నియు నట్లుండనిండు. ప్రయాణికులకుఁ గూర్చుండుసౌకర్యము కలుగఁజేసితే, అన్నిసౌకర్యాలును జేసినట్టే. ఇప్పు డన్నిఁటికంటెను జోటులేకపోవుటయే గొప్ప యిబ్బంది. ఆయిబ్బందిని తొలఁగించుట మొదటిపని. అధికముగాఁ బెట్టెలు వేయ

టయుఁ బెట్టి కొంతమందికూర్చుండవలెనో యంతకంటె నెక్కువగాఁ గూర్చుండు నవసరము కల్గించకపోవుటయు నవసరమైతే బండ్లసంఖ్యకూడ హెచ్చించుటయుఁ జేయవలె. పశువులను బందెలదొడ్డికిఁ దోలిన ట్లున్న దిప్పటిపద్ధతి. రైలుకెక్కువ లాభము కలుగఁజేయువది 3వ తరగతిప్రయాణికులు. వాండ్రకే బొత్తిగా సౌకర్యాలు లేకపోవుట బ్రిటిషిండియాలోఁ బరిస్థితు లిప్పుడే మాఱుసూచనలు లేవు. అధికారులకుఁ బ్రజలకు మధ్యనున్న మహాంతర మట్లే యున్నది. మాఱినట్లు కనఁబడినను మాటలలోనే కాని హృదయములో మాఱినసూచనలు లేవు. అధికారి కింకను గర్వము జులుము నశించలేదు. పోలీసుల కింకను మర్యాద యేమో కానఁ గలుగలేదు. అన్నింటికిని మూలమైన లంచగొండితనము నశించలేదు. ప్రస్తుతపు మద్రాసు కాంగ్రెసు మంత్రివర్గము వచ్చినవెంటనే యేవో ప్రగల్భాలు కొట్టినారు. చల్లారినది. పరిస్థితు లట్లే యున్నవి. చతుష్పథము దగ్గరి పోలీసుజవాను బండ్లవాండ్రదగ్గఱ మామూళ్ళు వసూలు చేయుచునే యున్నాఁడు. బుకింగుక్లార్కు బండివచ్చుటకు 5 నిమిషములు పూర్వము టిక్కట్లిచ్చుట ప్రారంభించి మిగిలిన చిల్లరకోసము ప్రయాణికుల బాధ పెట్టుచునే యున్నాఁడు. కోర్టుమీఁదా జప్తులలోను కేసులలోను భూములకుఁ దప్పు ధరలు వేయుచునే యున్నాఁడు. బెంచిగుమాస్తామామూ లీయనిచో నర్జెంటార్డర్లు పడుటయే లేదు. ఉపాధ్యాయునివద్దఁ బ్రయివేటు చెప్పికొను విద్యార్థులే ప్యాసగుచున్నారు. ఇట్లెన్నియని వ్రాయుదు?

—♦ దేవాలయ ప్రవేశ వ్యతిరేకదళము ♦—

(వి. ఆర్. అనంతరామయ్యర్ గారు, పాలఘాటు.)

మలబారు దేవాలయప్రవేశ బిల్లునకు గవర్నరుగా రంగీకారము నిచ్చియున్నారు. దీనివలనఁగలుగఁబోవు నష్టములను సదాచారులు తెలిసికొనునట్లు చేయు తలంపుతోను నీయక్రమమగు చట్టమువలన దేవాలయముల దుర్గతిని దెలుపుటకును దేవాలయముల పురాతన సంపదను వ్యాపింపఁజేయు తలంపుతోను ఫిబ్రవరి 10 వ తేది పాలఘాటునుంచి యొక గురువాయూరు యాత్రాదళము బయలు దేఱుచుఁ బొన్నానితాలూకా మీఁదుగా ఫిబ్రవరి యాఖరువారమునకు గురువాయూరు చేరును. ఈదళమునందు 80 మంది యువకులు కలరు. పండిత యు. పి. కృష్ణమాచార్య (బెనారస్) గారు నాయకులుగ నుందురు.

—♦ దేవాలయప్రవేశశాసనము - కాంగ్రెసు తాటస్థ్యము ♦—

(క. కామేశ్వరశర్మ, తెనాలి)

... అస్పృశ్యుల కాలయప్రవేశ మిచ్చుటకొఱకే తాను జీవించియుంటినను ప్రధానిగారి యుద్దేశము నేఁటికి సఫలమైనదనవచ్చును. మలబారునుండి యెన్నియో మహాజర్లు వచ్చినను వానిని బాటించలేదు దేవాలయ ప్రవేశశాసనము గాక దేవాలయ ప్రవేశపు నిరోధశాసనముగఁ బరిణమించునని పాతెటుగారు చెప్పినను నిట్టి

బిల్లు ప్రవేశపెట్టవలయునని తమయుద్దేశమైనట్లు కాంగ్రెసుపక్షమువా రెన్నికల సమయమునందే బహిరంగముగఁ బ్రకటించిన నెన్నికలఫలితము లేవిధముగ నుండునో యూహింప వీలులేదనియు మతసంప్రదాయముల భంగపఱచునట్టి యిట్టిబిల్లు ప్రవేశపెట్టఁబడునని ముందుగనే తెలిపియుండిన సామాన్యప్రజలు కాంగ్రెసును బలపఱచియుండెడవారాయని సందేహింపవలసి యుండుననియు జి. కృష్ణరావుగా రాక్షేపించినను గాంగ్రెసు పక్షమువారు నిరంకుశముగఁ జట్టము గావించుట విచారకరము. అస్పృశ్యతానివారణ కాంగ్రెస్ కార్యక్రమమునఁ బ్రధానాంశమను విషయ మందఱకుఁ దెలియునని ప్రధానమంత్రిగారు చెప్పిన సమాధాన మశాస్త్రీయము. యం. సి. రాజాగా రెన్నికలసమయమునఁ గాంగ్రెసువా రీకార్యక్రమమును స్పష్టముగఁ బ్రకటింపలేదను నాక్షేపణ సరికాదనియు నస్పృశ్యతానివారణ కాంగ్రెసు కార్యక్రమమున మిగులఁ బ్రధానమగు విషయమని యందఱకుఁ దెలియుననియుఁ దెలిసియే ప్రజలు కాంగ్రెసు నభ్యర్థుల నెన్నుకొనిరనియుఁ జెప్పుట వినువారి కాశ్చర్యము గొల్పకమానదు. ప్రధాన మంత్రిగారేమి యం. సి. రాజాగారేమి తమ సమాధానములో నస్పృశ్యత మతమునకు సంబంధించినదని యొప్పుకొనుచు ... కాంగ్రెసు మతవిషయములలోఁ దాటస్థ్యమవహింతుమని ప్రగల్భములు కొట్టుట దేనికి? అస్పృశ్యత మతవిషయమని దెలిసియుఁ గాంగ్రెస్ నీతికి విరుద్ధముగఁ దన్నివారణకుఁ బూనుట యేలకో తెలియకున్నది. వాగ్దాన మొకటి, చేయున దొకటి. కాంగ్రెస్ నీతికి విరుద్ధముగ నస్పృశ్యతానివారణకుఁ బూనుకొన్న యీకాంగ్రెస్ పక్షమువారు తమయవినీతిని గుర్తించి తత్కార్యక్రమ నిర్వహణము మానుకొనుట పోయి దానినే యాదర్శప్రాయముగఁ గైకొని దేవాలయప్రవేశశాసనము గావించుట శోచనీయము.

ఎన్నికలందుఁ బ్రకటించిన నపజయము తప్పదని తెలిసియు యుక్తిచేఁ దప్పించుకొనుటకు యత్నించుచున్నారు. మతవిషయములలోఁ దాటస్థ్యమవహింతుమని చెప్పిన కాంగ్రెసువారు చట్టమున జోక్యముపుచ్చుకొందురని తలంచు టెట్లు? తాటస్థ్యమవహింతుమని చెప్పుట భ్రమింపఁజేయుటకేయని భావింపవలసివచ్చుచున్నది. మఱలఁ బ్రజాభిప్రాయము కనుగొను టెందులకు? దేవాలయములలోనికి హరిజను లను రానీయవలెనని శాసించరాదా యని వర్. కే. వి. రెడ్డినాయుఁడుగారు ప్రశ్నింప నట్లు శాసించుటకుఁ బ్రభుత్వము వారికి బలమున్నదని ప్రధానమంత్రిగారు చెప్పిన మాట లెప్పటికయ్యది ప్రస్తుత మప్పటి కామాటలాడుమను నీతివాక్యమునఁ దగును. బలము ప్రభుత్వము వారికి నేటికి వచ్చినది. ఓట్లుకొఱకలసినప్పు డిట్టిబిల్లుల విషయమై రవంతయైన బైటఁబెట్టక యోట్లనిండని ప్రార్థించి వారిసహాయముతో శాసనసభల నలంకరించిన కాంగ్రెస్ పక్షమువారికి బలము లేకెట్లు పోవును? అస్పృశ్యతానివారణ మనసులోఁ బెట్టుకొని సత్యాగ్రహమునుమిష చే నందఱఁ దనవలలో వైచుకొని యస్పృశ్యతఁ బాటింపవాఁడని వారలచేఁ దలలాడింపఁజేసి మతసాంఘికకలహములు గోరువాఁడు కాంగ్రెసునఁ జేరరాదని చెప్పినట్లుచేసి కాంగ్రెసు సభ్యులగను

కాంగ్రెసు కోట్లనిచ్చెడు వారిని సంపాదించి బలమున్నదనిన ననవచ్చును. నేటికైనను మించిపోయినది లేదు. మతవిషయములలో జోక్యము కల్పించు కొందుమని బహిరంగముగఁ బ్రకటించి తమకా వనసభ్యత్వములకు రాజీనామా లీయఁగలుదురా? లేదు. ఇంకను బలమున్న సంగతి ధృఢపడినఁగాని మతవిషయములలో జోక్యము కల్పించుకొను సంగతి బైటఁబెట్టుటకు వీలులేదు. తాటస్థ్యవిధానము తాత్కాలికమే కాని శాశ్వతనిర్ధారణ గాదని శాసనసభాబహిష్కారమువలెఁ బ్రకటింపవచ్చును గదా? మతసంస్థలవిషయము రాజ్యాంగశాసనమున ఫెడరలధికారమునఁ గాని రాష్ట్రీయాధికారమునఁగాని యుభయాధికార పట్టియందుఁగాని చేర్పఁబడి యుండ లేదనియు నందుచే గవర్నరు జనరలుగారి యనుమతి పొంది రాష్ట్రీయ విషయములలోఁ జేర్పఁబడిననేతప్ప సభవారీచట్టమును చర్చించుట కధికారము లేదనియు నారాయణస్వామినాయుఁడుగా రాక్షేపించినప్పు డిది రాష్ట్రీయాంశములలోఁ జేర్పఁబడిన యెండోమెంటులక్రిందకు వచ్చునని సమాధానము చెప్పుటయు, జె. ఏ. సాల్డానాగారు రాజ్యాంగ శాసనము 298 సెక్షనందు సాంఘిక కులాచార సంప్రదాయములలో జోక్యము పుచ్చుకొనుటకుఁ బ్రభుత్వమువారి కధికారము లేదని నిషేధింపఁబడెననియు నందుచే మతాచారముల మార్చునట్టి యీ చట్టమును చర్చించుటకు సభవారి కధికారము లేదనియు నాక్షేపించినప్పుడు - దేవాలయసంస్థ లాస్తివంటి వనియు నాస్తులకు సంబంధించిన విషయములలో శాసననిర్మాణ మొనర్చుటకు రాష్ట్రీయశాసనసభవారికి సంపూర్ణముగ నధికారము గలదనియు 298 సెక్షనీచట్టమునకు వర్తించదనియు సమాధానము చెప్పుటయు జి. కృష్ణరావుగారి యాక్షేపణ కస్పృశ్యతానివారణ కాంగ్రెసు కార్యక్రమమునఁ బ్రధానమగు విషయముగాన వేఱుగఁ బ్రకటింపనవసరము లేదను సమాధానము చెప్పుటయుఁ జూడ నేదో యొక విధముగ సమాధానముఁ జెప్పి మతవిషయములలో జోక్యము కల్పించుకొనునది ప్రధానమంత్రిగారి నిశ్చయాభిప్రాయమై యుండవచ్చునని తోఁపక మానదు.

—♦ కాంగ్రెస్, అతిచారము ♦—

(శతావధాని— గాడేపల్లి వీరరాఘవశాస్త్రిగారు, గద్వాల)

భారత ప్రజాసంస్థ యని కాంగ్రెసును సృజించిన దాదాభాయ్ నవరోజీ మెహతా మొదలగు పితామహులును విపినచంద్రపాలు గోపాలకృష్ణ గోఖలే బాలగంగాధరతిలక మహాశయ నాయకమణులును ప్రారంభకులయ్యుఁ గాంగ్రెసు సభ్యనిర్ణయ మాత్రమున గట్టి పునాది లేకున్న నీళ్లలోని వ్రాఁతలవలె బొమ్మలాటలవలె బలవత్ప్రభు ప్రతిఘటనకోర్వ నెదురొఱసినపుడు పేరెత్తి పరియలు కాఁగలదను దూరదృష్టితో సాంగ్లవిద్యాపారీణులై తప్పులకు పోనివారై ధనికులై చందాలకు వెలవనివారై బహుకుటుంబులై యాత్మత్యాగ పరాయణులై శరేల (రాజప్రతినిధి) పదవినిగూడ నెన్నిమారు లభ్యర్థించినఁ దృణప్రాయముగ నిరసించి

మంచిచెడ్డలు తెలియఁగల వారినే సంఘములో నెన్నుకొని చేర్చుకొనుచుఁ దళితుల సంస్కరించుచు సక్రమాభివృద్ధి (చ్యుతియెఱుఁగని దశ)తో నెదుగుచుండిరి, కనుక సభ్యసంఖ్యమాత్ర మెక్కువ కాఁజాలక మిక్కిలి యల్పముగ నుండెను గాని పరిషత్తు శత్రువుల కభేద్యముగఁ బ్రతిధ్వనించుచు నైకమత్యముతోఁ బ్రబలెను.

నేఁడు...విద్వాంసులు నవిద్వాంసులు నబలులుఁ బ్రబలులుసంఖ్యకెక్కువవారై కిక్కిరియుట వీరిద్వారమునఁ దాత్కాలికలాభము (ప్రవేశపురుసుము) సమకూరి సంఘాకారమై ప్రతివాదిభయజనకముగ నేర్పడినది. ఎక్కువసంఖ్య యొత్తిడి కార్యసాధనముగ నెంచుచుండిరేకాని యీసభ్యు లసంస్కృతులై పూర్వోత్తర చారిత్రాత్మకదృష్టి కలవారై ముందటిరస్తా కడ్డుపడుచుఁ జీలికలై స్వపక్షపరపక్ష ప్రబల దుర్బల సంవిధానము లెఱుఁగక నడుగడుగున గుంపులు గుంపులుగ చెదరు చుండుటలో వీరి యొక్కవసంఖ్య యయ్యవారిమోకా ళ్ళయ్యవారికే తట్టుకొన్న ట్లగుట గమనింపరైరి.

ఇప్పు డది యనుభవమునకు వచ్చి కాంగ్రెసు ప్రచార మతిచారమై సమంతతో వ్యాప్తి యతివ్యాప్తియై జడిమవహించిన నవ్యాప్తియై దోషభూయిష్ఠతతో నందందు శిక్షింపఁబడుచు నుదాసీనతకు లొంగవలసెను.

నేఁటి మనకాంగ్రెసు మహామంత్రి నాయకులఁ జీతము లెక్కించుతటి సూర్యు అనుచుఁ జంద్రులనుచుఁ గుజాదిసకలగ్రహములనుచు లెక్కించితిమి. వీరందఱి దృష్టియూ కొందఱిదృష్టియూ నేఁటికి వెగటై చేఁదు కొఱికిన ట్లగపడు చున్నది.

దురధికార సంస్కరణము, ఆర్థికస్థితి, నిరుద్యోగసమస్య, క్షామ నివారణోపాయాన్వేషణము నక్రమవిద్యావిధానము చేతిపనులు వ్యాపింపఁజేయుట మొద అగునవి పెక్కవసరము లుండ స్వసంఘ భేదాభిప్రాయములతో కెదురునూచు వారితో నుపక్రమింపఁబడిన మత విరోధక హాయశాసనము లల్లుటతో నెక్కువ పరిశ్రమము పుచ్చుకొనుచున్నారు. తక్కినవి లాటీ ప్రయోగప్రదములని నిర్బాధకములగు వీనిలోనికి దిగినట్లున్నది.

హరిజనదేవాలయ ప్రవేశశాసన ముపక్రమించుటకుఁ దొలుత బహుజనాంగీకార మరయవలసియున్నదని వాక్రుచ్చిన ప్రధానమంత్రి లిప్పు డనంతశయనమును ధ్రువనక్షత్రముగఁ జూపించి తిరుపతి దేవస్థానమున నిరాఘాటముగఁ బ్రవేశింప నభిప్రాయ మొసంగుటయు వారోడఁబడకున్నఁ జట్టముగ నేర్పఱచు పూనిక గనఁబఱచుటయు వింతలో వింతగ నున్నది.

ఎట్టకేలకు ములబారున నంకురింపఁజేయఁజూచిరికాని వీరి చట్టమున కచ్చట ముక్కుదూఱ నీయక తత్ప్రాంతీయ సోదరులు కాయకష్టము లోర్చి కట్టి నోటీసు గూడ మంత్రుల కుపాయనముగ నర్పించిరి.

శిక్షాస్మృతి కేల ధరించిన దొర లకారణ మానవ సహజవర్ణాశ్రమధర్మనిర్మూలన కర్మిణుల నిర్మథన మొనర్పఁదలఁపరైరి.

సంస్కర్తల చట్టములు నాలుగింటిలోఁ గంచుకోగడా వెలిఁగించి చూచినను నాఁకలి తీర్చునదియు దప్పిక మాన్పునదియు పెద్దరిక మొసఁగు నదియు నొకటియైన లేదు. మీఁదు మిక్కిలి విపరీతము లున్నవి. తమకున్న గాల్గువారముల నైన దుర్వినియోగ మొనర్చుచుండుటకన్న నీసంఘ విచ్ఛేదన కార్యము లవలకు నెట్టి నేఁడైన మన మంత్రులు కాలయాపన మొనర్చుట పరమధర్మముగ నుండ మలబారువారు దేవాలయ ప్రవేశశాసన మొనర్చి యాత్మశాంతికిఁ గొంత తావేర్పరించుకొనిరి. శ్లో॥ యేన కేనాప్యుపాయేన...యను శ్లోకానుసార ముపయోగానుపయోగ చర్చ యెట్లయినను భావి చరిత్రకారుల లేఖినులలోని సువర్ణాక్షర రాజతాహ్రాప్తి వసమానముగ నేఁటి కాంగ్రెసు నియంతలు సంపాదించుట వింతకాదు.

శ్లో॥ మజ్జన్నపి పయోరాశౌ । లబ్ధ్వా సర్పావలంబనం । నముంచతి నచాదత్తే । తథా మృత్యోస్మి సంప్రతి॥ అనినట్లు కాంగ్రెసు సంస్థ నంగారకణము లాడి గట్టినట్లు ప్రాణులకును మానుటకును వీలొందనక పట్టుబడియగు తాను సమకూర్చుకొనిన కాయలోనంతె వొంద వలసిన ట్లయినది. మలబారు దేవాలయప్రవేశపుబిల్లు కేరలము మత్స్యగంధికిఁ బారాశరోద్భవము వలెఁ గుంతికి రాధేయజననము వలె సద్యఃప్రసవదశలో నింతింతై వటుఁడింతయై యని పెరిఁగినది. ఈ శాసన శీర్షోదయమునఁ బ్రధాన మంత్రి పాని మార్గగీతములు డాక్టరు చికిత్సల నాళిక్యంతవాది హస్తలాఘవములు మిక్కిలి ప్రశంసాపాత్రములు. ప్రధానమంత్రి నింతటి యోధుల రాజాజి యని ప్రజలనుట చాలదని నా యభిప్రాయము. రాజరాజాజియనిన సన్వర్థనామమై దుశ్శాసనాగ్రజన్మత్వమో, నిరంకుశ సత్యాన్వేషణ పరిపాలనా చాకచక్యమో, ధర్మనిర్మథనకర్మిణతయో, భగవత్ప్రతిపక్షదానవరాధేయాదియోధపాలకత్వమో పాత్రతిని బట్టి సిద్ధింపఁగలదు. ఇన్ని మండలములుగల రాష్ట్రపుఁ బ్రజాప్రతినిధ్యమహామంత్రి కంత మాత్రపు బిరుద మర్హమే యగుచున్నది.

సోదరులారా! కాంగ్రెసు సంస్థ మనదియే. మహామంత్రులు నాయకులు మనవారలే. వారిని దూషించుటకు నోరు రాకున్నది. వారితో మనవులు సాగించి జవాబు లెన్నిసారులో యడిగితిమి. వారు మేల్కొని నిద్రాళులవలెఁ బనులు సాగించుచు మన మత ధర్మములమీఁద దాడిసాగించుచున్నారు. పెక్కుసభల కనేకులు విద్వాంసులు సంక్షోభావమైనను వారిదృష్టి మారలేదు. పైపెచ్చు మొన్నటి శాసన మొనర్చు కాలమందలి చర్చ వినిన వారిని జడి నిష్ప్రయోజనమువి తెలియుటయే గాక వారి యుపమార్గము వారికి సాక్షాత్కరించునట్లు మనము కార్యదీక్ష నందవలసి నట్లు తేటపడును. పాప మాసనాతనవాది (పాలస్త్రీను) మలబారులోఁ గొన్ని నిమ్న జాతులకు మతికొన్ని చాతుర్వర్ణ్యమున కనియైన సంస్కరింపుఁడని సెనరూనఁబలికెను. దానికి నిమ్నజాతుల వగ్రజాతులతోఁ గల్పుటయే కాంగ్రెసు ప్రధానసూత్రభాగమగుటవలనఁ దామట్లు వారికిఁగొన్ని వీరికిఁగొన్ని యని భేద మెంతమాత్రము చేయమనియు గొప్ప సంస్కర్తల కుమారులు మీరు నిట్లు కోరుట నాశ్చర్యమగుచున్నదనియుఁ బ్రధానమంత్రులు విస్మయ మభినయించిరి. నిరంకుశపరిపాలనా

శాసనముల నెదిరించి ప్రజాసౌకర్యము లేర్పరించుటకుఁ గాంగ్రెసు ప్రధానదృష్టి యని లోకమెఱుఁగును గాని చాతుర్వర్ణ్యములో సంకరజాతిని దూర్చుటకు వీరికెవ్వరు వోటొసంగియుండరు. ఒకవేళ నైకమత్యదృష్టితో సంఘకార్యములలో నందఱు సమానబాధ్యత వహింప నవసరమనినఁ గొంత మెఱుఁగె. కాని వీరితో వారిని జేర్చుటకే కాంగ్రెసుప్రధానదృష్టి యయినట్లు వారు సెలవిచ్చినప్పుడు వారితో వారి సంస్థతో సనాతనుల కలహా లెట్లుపకరించును ? ఏమి వీరినిశాఘాతు వాక్ప్రచారము ? వీరికీయాసన సిద్ధికొఱకుఁ దపఃప్రత్యక్షదేవతలై వరములిచ్చిన వోటర్లు తొలుదొల్త పదిరూపాయలకుఁబైన పన్నుచెల్లించు భూస్వాములుకదా ? హరిజనులలో మచ్చున కొక్కరైన వోటొసంగిరా ? అసెంబ్లీకినటులె 5 రూపాయలు పన్ను చెల్లించువారుకదా యభ్యనుజ్ఞ నిచ్చినది ? ఇట్టి వోటర్లు తమ వోటులు వీరికిఁ గిరీటముగ నలంకరించి యీ సంకరకార్యజాలము లొనర్పుఁడనియా బుద్ధ్యాగ్రహణ మొసంగిరి ? రామరామ 0-4-0 ల వోటర్లువారే యొక్కపై వీరిని పైకిఁదెచ్చిరని ప్రత్యుపకారమొనరింప వాగ్దానమొసంగి తీర్చుకొనుచున్నారా ? ఎట్లే యగుఁ గాక. వారగ్రస్థాన స్థితులు. వారి వ్యక్తి విమర్శ మహాపరాధము మన యోగ్యతకు మించిన కార్యము. పుష్పదండలు మెడనిండఁ జుట్టి యుత్సవముతో నడిపింపఁబడిన పశువు వధ్యశాలదరి కరిగినట్లు మనమును గాంగ్రెసు మహానాయకులచే తోసపుచ్చఁబడితిమి. పాలకుల శాసనములలో వీరెట్లు మెలఁగిరో వీరి శాసనములలో మన మట్లే తలఁదూర్పవలయును.

భూస్వాముల లాభనష్టము లాలోచింప మెంబరును వోటుచేయుటలో నే దరిద్రభూమియైన లేని దరిద్రుని నాల్గణాలొసంగిన వోటరుగ నెన్నిన మనకెట్లు న్యాయమగుపట్టును ? మతగ్రంథము లెఱుఁగక తనమతమె మతమను వారిచే శాసనము లుదయింపఁజేసిన మనమెట్లు పాటింతుము ? కనుక సంఘదృష్టి మాలవీయ మహామ్మదీయాదులవలె మనమొక ప్రక్క లాగులాడవలసి యున్నది. (1) దుశ్శాసన ధిక్కరణము. (2) పరభాషాప్రాధాన్య విద్యా పరిశ్రమాశ్రమ నిర్మాణము (3) అద్యతన విద్యా బహిష్కరణము (4) గ్రంథాలయోపన్యాసక ప్రచారము (5) సనాతనదినపత్రికా స్థాపనము — వీనికై విశ్రవిరామము లేక కొనసాగించుటకు ద్రవ్యదాతలు త్యాగదీక్షతోను విద్వాంసులు ప్రచారముతోను యువకులు భాషాభ్యాసాదులతోను సత్రమాభివృద్ధికిఁ గడంగవలయునుగాని పరు లివి యొనరింతురని యున్న ముప్పేర్పడును. విద్యాభిరుచిగల దివ్యప్రబోధాశ్రమముల నింగ్లీషు 6 ఫారములకైనఁ బ్రబోధింపఁగల యొక యుపాధ్యాయునితో పెం పెక్కించినఁ గాలేజీలయొక్క ప్రయోజనము జీతములు తలుచఁబాఱును. ఏజిల్లాలలోని విద్యాలయములు బాలుర విసర్జించి బీడుపడినవో యొకరికి విసువుదయించి స్వమాతృస్తన్య మభిరుచిగ నిచ్చుచుండిరో మీ రరయుఁడు. వేయిశాసనము లుట్టిపడనీ కోటి బెట్టిదము లెదిరింపనీ. మనవారి వానూకార్య విడిపించిన మఱునాఁడు వీరికిఁ గిరణసంకుచిత ముగుటము మీరెఱుఁగుదురు. ఆచరణమునఁ బెట్టక నోట ననుచుఁ జదివినదియె చదువుచు వేసిన వేషములు వేయుచు నుండుటనుబట్టి ఫల మగుపట్టదు. భాషాసంస్కారమునకు సాహసింపుఁడు. దీని కేశాసనము లడ్డులేవు. సమయము జార్పకుఁడు. మందలించినందుకు క్షమింపుఁడు.

ఆంధ్రవాఙ్మయమునకు, అధికాక్షరావశ్యకత

(సహస్రావధాని జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారు)

మన యాంధ్రభాష యితర దేశభాషలకన్న మిన్నయై యనంతభావప్రకటన సమర్థమై దినదినమును బెక్కువన్నెచిన్నెలం జెలుచు లలితశయ్యాలం దూఁగుచున్న దని పెక్కు వక్కాణింప నవసరము లేదు. భావప్రకటనము భాషాప్రయోజనము. ఈయంశము పండితలోకమునకు హృద్గతమైన విషయము.

భాషాయోషకు లిపి స్వరూపము. హారాదివ దలంకారా యమున ట్లుపమాదు లలంకారప్రాయములు. వ్యాకరణము సౌశబ్ద్యాదిగుణసంజనకము; వ్యంగ్యధర్మము జీవప్రాయము. ప్రపంచధర్మము శబ్దస్పర్శరూపరసగంధవ్యాపారపూరితము. తద్విషయికభావప్రకటనము పంచభూతాత్మకశరీరి కత్యంతావసరము. పంచేంద్రియవ్యాపారభావనిష్క్రియము నిశ్చయముగఁ జేయఁగల భాష పరిపూర్ణతను బొందినదని చెప్పవచ్చును. స్పర్శరూపరసగంధనైజములను గుఱించి సర్వసాధారణముగ నుపమాదుల సాహాయ్యముచేఁ బ్రసంగింపవచ్చును. తద్విషయిక భావప్రకటన మక్షరవిన్యాసముచే సులభసాధ్యము. కాని శబ్దసంబంధిభావప్రకటనము పెక్కుభాషలలోఁ బరిపూర్ణతను బొందలేదని పరిశోధకులకు విశదము. స్పర్శసంబంధిభావప్రకటనమునకు “ఈరేకుల వాగ మేను లేఁజిగురుటాకువలె మృదులముగ నున్న”దని చెప్పవచ్చును. ఈకుమారుఁడు తల్లిపోలికగలవాఁడని రూపసాదృశ్యమును బ్రకటింపవచ్చును. ద్రాక్షారస మిక్షురసమువలె మధురముగ నున్నదని తన్మాధుర్యనైజమును నిరూపింపవచ్చును. ఫణిరాజఫణము వల్మీకనిర్గతమగునపుడు వికచమల్లికాపరిమళముఁ జిమ్ముచున్నదని తద్గంధనైజము నభివర్ణింపవచ్చును. కాని శబ్దనైజభాషణమునఁ బెక్కుసందర్భములయం దసంభవత గలదు. మార్జాలాది ధ్వనిసాదృశ్యము చెప్పుటకు సక్రమమైన యుపమానపదార్థములు దొరకుట దుస్సాధ్యము. అందువలనఁ గేవల శబ్దానుకరణ మవశ్యముగఁ గానవచ్చెడిని. పిల్లి “మ్యావు” మనునని యశ్రుతపూర్వునకు వినిపించునపుడు మార్జాలశబ్దనైజము బోధపడనేరదు. ఈలోపము పూరించుట కవశ్యకాంశము చర్చనీయము. ఈవిషయమున నభినవత్వపరిగ్రహణము భాషాయోషకభివృద్ధికారణముగాని యనావశ్యకము గాదు.

కొన్నియెడల సంధ్యాదినిర్దేశమువలన నేర్పడు శబ్దస్వరూపముల యుచ్చారణము నైజార్థబోధకమగు వ్యావహారికోచ్చారణముకంటె భిన్నముగ నుచ్చరింపఁబడియెడిని. తాటి+ఆకు, ఈరెండు శబ్దములఁ గలపినఁ దాటాకని వ్రాయవలయును. ఈసంధి శాబ్దికనియమదృష్టిచే సమంజసమగుఁగాక. కాని ప్రపంచవ్యవహారమున నియ్యది యుపయోగింపఁబడుచున్నది. “నాలుగు తాటాకు చాపలు తెండు” అని వాడుదురు గాని “తాటియాకుల చాపలని వ్యవహారము మృగ్యము. జనసామాన్యసముచ్చార్యమాణమగు “తాటాకు” నందలి టకారమునకుఁ దాలవ్యోచ్చారణము శ్రుతిపుటమునకు మనోహరముగఁ దోఁచెడిని. ఈయుచ్చార్యమాణశబ్దమలేఖనీయమగుట శోచనీయము. ఇట్టి మధురోచ్చార్యమాణశబ్దనైజము లేఖ్యము గాకుండుటయే భాషాయోషకుఁగల కొఱంత.

ఇట్లుచ్చారణమాధుర్యమును బ్రకటింపనేరని శబ్దజాల మింకను గలదు. గొళ్లెము దండెము మున్నగుశబ్దముల బహువచనములగు గొళ్ళ్యాలు దండ్యాలు

మున్నగు శబ్దములయందీలోపము దృశ్యము. భాషాయోషకు లిపి స్వరూపమంటిమి. లిపియందలి యీలోపము స్వరూపమున నసంపూర్ణత. దీనిని బూరింపుట భాషాభిమానులకర్తవ్యము. కొన్ని సందర్భముల నన్యభాషాపదములు స్వభాషలో నుచ్చరింపఁబడవలసిన యావశ్యకత గలుగుచున్నది. "సిఫారిసు" అనుపదము సర్వసాధారణముగ నుపయోగింపక తప్పుటలేదు. అట్టియెడ పకార, ఫకారములకంటె, భిన్నోచ్చారణముగల (ఫ)కారమొకటి యాంధ్రమున కవసరము. గ్రంథవిస్తరభీతిచేఁ బెక్కు ఉదాహరణము లిందొసంగఁబడుట లేదు.

ఈలోపమును బూరించుటకు చ చ జ జ లకువలె నన్నివర్ణములకును బైన "ు" ఈ తోడిపుగుర్తు వ్రాయుచుఁ దాలవ్యోచ్చారణము నొందింప నవకాశము గలుగఁజేయనగు. "సిఫారిసు"లోని ఫకారము పట్టునవలెఁ దద్భిన్నోచ్చారణావశ్యకతపట్ల లేఖనసౌలభ్యముగల "ు" "ఈ"సంపంగి" గుర్తు నుపయోగించిన సమర్థమని యూహ.

చేంబర్లైను

(మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు.)

శా. ఎట్టుల్ నమ్మెదవయ్య? యాముసులొనీ హిట్లర్లు నిన్నట్టులన్
బుట్టం బెట్టుట నిన్న మొన్ననె కదా! మ్యూనిచ్ సమావేశమం
దట్టే చెప్పక కొంపముంచను సమాహ్వానాలపైఁ బోయి నీ
యట్టుం బుట్టువు నానవాళులు నజాయంబారముల్ వారికిన్. 1

శా. పొట్టం బెట్టుక యాస్ట్రియా నెపుడొ యాపోశించి సూడేటనున్
బొట్టుకారక్తము చిందకుండ నదిగో! పోలండు హాలండ్లకై
లొట్టల్ వేయుచు హిట్లరాముసులొనీలో చేరియే యుండె. నీ
గుట్టుం బట్టబయల్ పొనర్చి దుముకీ గొట్టించు చేంబర్ప్రభూ!

శా. ఉట్టంకించుచు నొక్కచో మజొకచో నుద్దేశ మున్నట్లె యూ
పట్టం బోవక చట్టనం బటు పటు స్వాహాలఁ గావించుటన్
నెట్టన్ దిట్టలు హిట్లరున్ ముసులొనీ నీచేతిలో లేరు. నీ
వట్టే మాత్రము సల్పినన్ భరతమున్ బట్టింతువు చేంబర్ప్రభూ! 3

శా. ఈడెన్ యూదుల నెచ్చమెచ్చటొ పడన్ హుంకారమాత్రంబునన్
బాదాక్రాంతులఁ జేసి జెక్కులకు గోష్పాదప్రమాణంబుగా
భూదానంబొనరించి లోఁగొనియె. రేపో మాపొ హిట్లర్ బ్రిటిష్
పాదుంగూడఁ గదల్చునే మొదలొయూ పాదించి చేంబర్ప్రభూ! 4

మ. ఇటలీజర్మనులున్ జపానొకటియై యామీఁ బ్రిటిష్ ఫ్రాన్సు మాం
డెటరీ రాజ్యము లూడలాగికొనఁ డ్యూ్యానిన్ కార్నికా నైను లి
థ్వుటికిన్ జల్లగఁ బెళ్ళ బెట్టి, రవి జార్జున్ ఫ్రాన్సు నొప్పింప మాం
డెటరీ లొక్కటిగావు మీవలన లేనీ క్షౌరకల్యాణమా. 5

—♦ సంస్మృతి ♦—

1. నిండుయౌవనమందు వచ్చితి। గడపితిని నీయందె వయసును
చెన్నపురమా పోయివచ్చెద। సెలవు నా కిమ్ము.

2. చంద్రదశను మహోన్నతములగు। సుఖములను నీయందె పొందితి
కుణాడిలో క్లేశాలనన్నిటి। ఇచ్చె జన్మగ్రామము.

3. ప్రభులమంత్రుల బుధవరేణ్యుల। గోష్ఠులన్ వర్తించుచుంటిని
జన్మజనపద శాలలో నిక। దినము లెట్లు గతించునో.

4. శ్రీమదాచార్యాశిషమ్ముల। కంటి ధీమచ్ఛాత్రరక్తిని
కొరత యేమి సరస్వతీపద। విరతిచే నాకు.

5. చూచితిని దేశాంతరమ్ముల। రాజధానుల విభవరీతులు
చెన్నపురి నీవక్షమునకే। వ్రాలు హృదయమ్ము.

6. వార్థితట విశ్రామ భూములు। భవనలక్ష్మీముగ్ధలీలలు
పార్థసారథి నిలయశుభములు। మరువజాలుదునె.

7. పాణినీయము వీరభూమిక। మమ్మటునికృతి రఘువువాఙ్మయ
భాష్యముఖ్యమ్ములును నీకడ। కన్నులను తెరచె.

8. వ్యాకరణసిద్ధాంత భాష్యము। మామక చ్ఛందస్సు రూపక
భాష్య ముభయవ్యాకృతులు నే। విధము మేల్కొనునో.

9. వ్యాకృతిని ఛందమున సాహితి। దుర్మతమ్ముల కూల్చి సత్య
ప్రవచనమ్ము నుపక్రమించితి। తల్లి నీయందె.

10. వదలి విద్యారంగమును నిను। క్లేశకారణ మైన చోటికె
తిరిగిపోవ ప్రయాణమైతిని। మరతువో నన్ను.

11. ప్రాణమిచ్చిన తల్లి పోయెను। పోయె ప్రాణప్రియము సంతతి.
పోయె ప్రాణాధిక కళత్రము। యేమి పోలేదు ?

12. పుత్రికలు సహధర్మచారిణి। శకటపీఠ మలంకరించగ
వారిమధ్యన నుండి కాంచితి। గృహశుభోత్కర్షమ్మును.

13. పుత్రికలులే. రశ్వశకటము। లేను. లేదు కళత్ర. మన్నమె
కృచ్ఛ్రలబ్ధ - మ్మింతకంటెను। దుఃఖ మే మింక.

14. క్షోభములు దుస్సహముకాగా। మానసము దేహమ్ము నివ్వాడు
పూర్ణవిరతిపదమ్ము కోరెడు। ప్రాప్యమో కాదో ?

పేరులేకుండ ముద్రింపించిన యీసంస్మృతి యెవరో మా కార్యస్థానమున కనిపిరి. ఔచిత్యమును బట్టి అక్కిరాజు ఉమాకాంత విద్యాశేఖరుల వారిదిగాఁ గనఁబడెడిని.

ప॥సం॥

చును. వర్తమానపత్రికాలోకనాభ్యాసముగలవార లుచితవర్తమానము కల వారగుదురు. దేశమునంగల నీతిబాహ్యుల యిక్కట్లును యోగ్యుల యభివృద్ధియు దినదినముఁ జెవి నిలుగట్టుకొని బోధించి మనస్సంకటముల నుడిపి బుద్ధికి వికాస ముదయింపఁజేయఁగల నిచ్చెలి వార్తాపత్రిక కాక యింకెవ్వరు ?

జగ:— ప్రతివారు వ్రాయను జదువను నేర్చుకొని యెప్పుడును బుస్తకాలు చదువుచుంటేఁ గాని బాగుపడరనికదా యింతసేపు చెప్పినది ! అటు లాకాశాన నెగిరెడివారికి నిటు చెప్పులు కుట్టుకొని బ్రతికెడివారికిఁగూడ విద్యయే కావలని వచ్చునట్లున్నదే !

కృ:— విద్యయనఁగాఁ గేవలము వ్రాయను జదువను నేర్చియుండుటమాత్రమే కాదు. సమస్తము నేర్పఁగల నేర్పు విద్యయనియే చెప్పవచ్చును. కమ్మరి యినుము కరఁగి పనిముట్లు చేయుటయుఁ (గాసెవాఁడు) గుళ్లు గోపురములం మేడలు మిద్దెలుఁ గట్టుటయు మాదిగవాఁడు చెప్పులు కుట్టుటయు విద్యలే యగును. అన్నియు లోకమున కావశ్యకములే. కాని సర్వవిద్యల నెఱిఁగినవారును వ్రాయను జదువను నేర్చియుండనిచోఁ బాండిత్యముగల పూర్వులుగాని దేశాంతరవాసులుగాని యావిద్య నెట్లు సులభసాధ్యముగావించి బహుజనోపయోగకరముగ నొనరించిరో తాను దెలిసికొనఁజాలకుండుటే కాక స్వానుభవమునఁ దాను గనిపెట్టిన నూతనాంశములం దన యనంతర సంతతివారికిఁగాని దేశాంతరవాసులకుఁగాని తెలియఁజేయఁజాలఁడు గావున నందఱును జదువుటయును వ్రాయుటయును నేర్చియుండుట యావశ్యకము. ఒకవిద్యయం దెంతపూర్ణపాండిత్యము గలవారును దదితరవిద్యాపారంగతుల సాయములేక తమకార్యముల నెల్ల నిర్వర్తింపఁజాలరు. ఎల్లవారును భిన్న విషయప్రవీణులు. వాయువిమానము లొనరించి దేశమున కద్భుతముదోఁపఁ జేయు వైమానికులును బాదరక్ష లొనర్చు పంచమునికంటె విద్యాధిక్యము గలవా రనరాదు వీర లొకరి పని మఱి యొకరు చేయలేకుండుటే యందులకుఁ గారణము.

జగ:— మన పిల్లకాలముఁ జదువుకొనుచుంటేఁ బనినేర్చుకొను టెప్పుడు ? కాఁపురానకుఁ బోవుట యెపుడు ?

కృ:— ఉపన్యాసమంజరియం దీవిషయము సమగ్రముగఁ జర్చింపఁబడియున్నది. స్త్రీల కున్నతవిద్య యనవసరము. ఉన్నతవిద్యాభ్యాసముచే నెల్లరకును ముఖ్యముగ స్త్రీలకు శరీరదార్ఢ్యము నశించును. విశేషకాలము చదువుచుండు యువతి భార్యగఁగాని తల్లిగఁగాని యధికోపయోగిని కాఁజాలదు. ఇంతియ కాక విద్యావ్యాసంగబాహుళ్యముచే స్త్రీలు సంతానము గనుశక్తి లేనివారగుదురని యొకానొక దేశాంతరవైద్యపండితరత్నము వక్కాణించియున్నాఁ

డు. ఇది యెటులైనను కాఁబోలును మన పూర్వులు మన కట్టి యవకాశము అనాదికాలముననే నిరసించిన ట్లగపడుచున్నది.

జగ:— నీవు చెప్పెడి సంగతు లన్నియు మంచివిగానే కనఁబడుచున్నవి కాని నా కేమో వింతగా నూత్రముండుచున్నది. కారణము తెలియదు కాని నిన బుద్ధి పుట్టించుండెడి నే నిప్పటి దప్పుడే మఱచిపోదునా. ఈచెవిలో దూఱిన సంగతి రెండవచెవినుండి జాఱిపోవుచున్నట్లే యుండెడిని ఎక్కడ నైనను నొక్కమాటమాత్రము తేపతేప బుద్ధిలో మెదలుచుండును. (మరలమరల) విందమనియు నడుగుదమనియు ననిపించెడిని, ఇంకొకసారి నిన్నడిగెదను. ఇప్పటికిఁ బోవే! [అని కార్యాంతరాసక్తయై నరిగెను]

(మంచి నాగరకమార్గముల నాబాల్యము నెఱుఁగకున్నను జగదంబయుఁ జెప్పిచూపిన నొప్పుకొను బుద్ధికుదురుగల మానిని యగుటంబట్టి లోకమున జనసామాన్యమువలెనే యీ మెఱుఁగును మంచిమాట లాలించినప్పుడెల్ల సంతోషవార్ధి నోలలాడుచుండును. ఈయిరువురి మైత్రి బలపడుచుండెను. గణపతిశాస్త్రి గీర్వాణాంధ్రములం బండితుఁడని మన మెఱుఁగుదుము. కృష్ణాబాయికి గీర్వాణమున నంతమాత్రమును బ్రవేశము లేదు. తెలుఁగు పొత్తంబుల వర్ణనాభాగములం గాక కథాసరళి నర్థము చేసికొనఁగల సామర్థ్యము గలిగియుండెను. తఱచుగ గ్రంథపఠనం బొనరించుచుండినందున నసర్గళముగఁ జదువఁగలిగియుండెను. తాఁ జదువునపు డర్థము తెలియని తావులం గుర్తులునిచి యావల భర్తగారు ప్రహ్లాదయుక్తుఁడై తీరుబాటుగ నున్నతఱిఁ గనిపెట్టి యా తావులం జూపి సంశయనివృత్తి గావించుకొనుచుండెను. ఇట్టి విషయంబులం దన వనితకు బోధించి తోడ్పడుట కాయనకు నుల్లాసము కలిగియుండెను. తన భర్తకు భాషాత్రయపాండిత్య మమరియుండఁ దన కొక తెనుఁగునందైనఁ దగినంత ప్రవేశము లేనందులకుఁ గుందుచు నాలోపము తన యొక్క మత్యభంగకారకము కాకుండునట్లు కడు మెలఁకువ గలిగి వర్తించుచుండెను. చదివిన మగఁడుఁ జదువని మగువయు జోడు కుదురుట కష్టమని మనంబునఁ దలంచుచుండెను. గణపతిశాస్త్రియు భాషాభివృద్ధితో పాటు జ్ఞానాభివృద్ధి గావించు నుపన్యాసంబులను బొత్తంబులను సంగ్రహించి సెలువులఁ దన బల్లపై నుంచుచుండెను. అవి తాను జదువవలెనని భర్తగారి తలంపని యూహించి యట్టిపొత్తంబు లతిశ్రద్ధతోఁ జదువుచుఁ దెలియనిచోటులం జూపి తెలిసికొనుచు భాషాజ్ఞానంబులం బెంపొందించుచుండెను. విద్యావంతులగు శాంతమూర్తులు లోకము నలరింపఁగలరని యెఱిఁగి వారు చదివిన యంశంబులఁ జక్కఁగ విమర్శించి పూసగ్రుచ్చినట్లుగఁ దన యత్తగారికిని దోడిచెలియలికిని వినిపించుచుఁ దన ప్రవర్తనయం దప్రమత్తయై విద్యవలన మానవులకు యుక్తాయుక్త వివేచనాశక్తి కలుగుననుమాట నుడువు సార్థకపఱచుచుండెను, ఇట్లుండుచు నొకనాఁడు తనలో)

కృ:— గౌరవము గాని వంచన గాని సంపాదించునది స్వప్రవర్తనమే కాని మఱియొండు కాదు. ఎట్టి యధములయందుఁ బుట్టినవారైనను యుక్తప్రవర్తన కలిగియున్నచో వారపేక్షింపకుండినను గౌరవప్రాప్తి కలుగుచుండును. ఉన్నతవంశసంభూతుఁడైనను గొప్ప యధికారపదవియం దున్నవాఁడైనను నయోగ్యవర్తనలు గలిగినవాఁడైనచో వానిని సామాన్యజనులును మిక్కిలి చులకనగఁ జూచుచుందురు వానికిఁ గలిగెడు గౌరవము జనుల యంతఃకరణమునందు కలుగక పైకిఁ గనఁబడుచున్నట్లు మాత్రముండి తదధికారావరణమునకు వెలుపల నిరసనము నందుచుండును. ఇట్టి గౌరవము నిలుకడ లేకుండును.

తే. గీ. ఒరులు కీడు చేయ నోర్పుచే నలరుచు
అలుక గలుగఁజేయునపుడు శాంత
మూని భాగ్య మమర నుచితవర్తనమున
నొనర మెలఁగువారె యోగ్యులిలను.

ఒరులు తన కపకృతి యొనరించి నపు డోర్పుచే సహించుచు, నలుక గలిగించు పను లొనరించిన శాంతము నూని ధనప్రాప్తి కలిగినపు డుచితప్రవర్తన కలిగియుండఁగలవారలే యోగ్యు లనిపించుకొనఁగలరు. మానవుల పురోవృద్ధికిని చెడిపోవుటకును స్వప్రవర్తనమే కారణము. మంచిచెడ్డలు రెండును సమీపవర్తులగు నన్నదమ్ములవంటివి ఈరెండును మన మనంబుల నుదయించి మనలను రాజమార్గంబుననైన మాలమార్గంబుననైన వర్తిలున ట్లాకర్షించుచుండును. ఏమార్గ మవలంబించువాఁ డాఫలము నందఁగలఁడు. రాజమార్గప్రవృత్తిగల మానవుని వెళ్ళఁగొట్టఁగలవార లెవరు? అట్టివారలు కుమార్గకవాటబంధనం బొనరించి తమ కట్టి యవకాశము లొదవకుండఁ గాపాడుకొనెదరు. తదితరు లెపుడును జాటుగఁ దిరుగుచుఁ దమ యనృతవర్తనము వెలువడకుండ సందర్భములం గుదుర్చుకొనుచు నొకపరి చెప్పిన యంశముల మరలమరల స్మరణకుం దెచ్చుకొనుచుందురు.

జగ:— (ఇంతలో వచ్చి) కృష్ణా! ఈదిన మేమిటో నీలో నీవే గొణుగుకొనుచున్నావు? విందును నాకుఁగూడఁ గొంచెము వినిపించు. ఇప్పటికాలములో నెవరును బిగ్గరగాఁ జదువనే చదువరు. ప్రతిదానిలోను గాలము మాఱిపోయినది.

కృ:— నిన్న మనము చదివినతరువాయినే చూచుచున్నాను ఎంత బిగ్గరగఁ జదివిన నంతమంచిదని మన యుపన్యాసమంజరియందుఁ జెప్పఁబడినది. పిల్లలు బిగ్గరగాఁ జదువుటచే శ్వాసకోశములును నంతర్నాడులును బలపడి దీర్ఘాయుష్మంతులు కాఁగలరు. ఇట్లు చదువుట కలవాటుపడినవారికి వేఱుగ శరీరవ్యాయామముల యవసరము కలుగదు. ఈసంగతి నాదికాలమునాఁడే

మన పూర్వులెఱిఁగియుండి వేదాధ్యయనము నుచ్చారధ్వనిచే నొనరించు నభ్యాసము కలిగియుండిరని మనము దలంచవచ్చును. తఱుచుగ నధ్యాపకులు బలిష్ఠులై దీర్ఘాయుష్మంతులగుటయు నిందుకుఁ దార్కాణము కదా!

జగ:— మనయాంధ్ర సంగతియేమిటి? మనము వేదము చదువవల్లకాదు కద! వ్యాయామముల కవకాశము తక్కువ. దీనికి మనమేమి చేయఁగలము?

కృ:— మన పూర్వులేర్పఱచిన పద్ధతులలోఁ బురుషులతో పాటు మనకును దేహబలమును నారోగ్యమును బెంపగుటకు ననేకవిధముల నేర్పా టొనరింపఁబడియున్నది. మనము వేదము (చదువరా) కుండుటకును మన బలమే మొదటి కారణము. ఎంతబలముగల యౌవనవతియు నొకపన్నము వల్లె చెప్పునప్పటికి శరీరమునఁ గల రోమకూపము లెల్లఁ జెమటచేఁ దడిసి వదలిపోవున ట్లుండును. ఇంతకాఠిన్యమును మనము భరింపఁజాలమనియును సదుచ్చారణ మొనరింపఁజాలమనియును మనవారలు మనల నీవేదాధ్యయనమునకు దూరస్థల నొనరించిరి. ఈయుచ్చారణాసమగ్రతచేతనే బ్రాహ్మణేతరుల నిందుకు ననర్హులనిరని తోఁచుచున్నది. మన మొనరింపవలసిన గృహకృత్యములును మనము వల్లించి పాడెడు పాటలును వంటచేయునపు డిరుపొద్దుల నగ్నికి సమీపమునఁ దడవుగ మెలఁగుచుండుటయు మనకు నూఱు వేదాధ్యయన వ్యాయామముల పెట్టుగ దేహబలమలవఱుచుచుండును. ఆడుపుట్టుక పుట్టి నిత్యము నీపాటి పనిలేనివా రెచటనో నూటికిఁ గోటికి నుందురేమో మన యోపన్యాసమంజరియం దింకొకమాట చదివియున్నాను. ఇప్పు డింగ్లీషు చదువు విద్యార్థులెల్లరును దినదినము దేహపరిశ్రమ మొనరించి బలము వృద్ధిపఱచుకొనుటకంటె నాకాలమున గంటసేపు సాగించుచుండిన వేదాధ్యయనము వలన జ్ఞానముతో పాటు శరీరబలమును బలపడుచుండెడిదని చెప్పఁబడియున్నది. ఇట్టి యేర్పాటులే జరిగినచో వ్యాయామసమయములం దఱుచుగఁ గలుగుచుండిన ప్రమాదములు తొలఁగిపోఁగలవఁట. అచటనే మన విషయమై దేహకార్శ్య మొనరించు కఠినకార్యము లొనరింపరాదనియు గాలియెండల నోర్చి తిలిదిరుగు కఠినకార్యములకు శరీరము లననుకూలములనియు నీని పాలిచ్చునావులు గేదెలఁ గృషియం దుంచిన గొడ్డువోయి యెట్లు వృద్ధిలేనివగునో యట్లనే స్త్రీజనులును బైన వివరించిన గృహకృత్యాదికములం దక్క మిక్కిలి కఠినకృత్యము లొనరించుచుండిన సంతానోత్పత్తి కాఁజాలదనియు నొకవేళ బిడ్డలు కలిగినను శరీరము సత్తుగ నుండక బిగిసియుండుటచే శిశువులకుఁ బాలు చాలక జీవించరు గాన స్త్రీలట్టిపనులను జేయరాదనియు జెప్పఁబడియున్నది.

వ. మఱియును 16

సీ. పతి వనంబులఁ గష్టపడుచుండ నింటియం
దతులితసౌఖ్యంబు లందరాదు.
కాంతుండు పరదేశగతుఁడైనతఱిని దా
బహువిధాలంకృతుల్ వడయరాదు.
అధిపతి యుపవాసవిధులను గృశియింప
ఘనరసాన్నంబులు దినఁగరాదు.
నాయకుం డెవ్వాడు నారచీరలు దాల్ప
పట్టుపుట్టంబులు గట్టరాదు.
విభుఁడు దైన్యంబు నొందెడువేళ వేడ్క
భావమున నుండరా దెట్టిపాటనైన.
ఏడుగడ భర్తయేచుమీ యింతులకును.
కాన సఖులెల్లఁ బతిభక్తిఁ బూనవలయు. 17

తే. ఈశుఁ డరుదేర నెదురుగా నేగి నికట
సీమకుం దోడితెచ్చి వే నేమ మరసి
అర్ఘ్యపాద్యాదిసత్క్రియ లమరఁజేసి
చరణయుగ్మంబు నొత్తుట సాధ్వి కొప్పు. 18

క. కావున సాధ్వీమణి యగుభూవిభునికుమారి నిఖిలభోగంబులు దా
పోవిడిచి యనిశ మటవిని జీవేశునిగూడి సేవఁ జేయుచునుండెన్.

ఉ. క్రూరమృగంబులే సఖులు. గొప్ప మనోహరకుంజరంజితో
దారవనంబులే జనపదంబులు. భూరి పతంగసంఘమే
కూరిమిబంధువర్గ. మతిఘోరప్రదాకులె యాటకత్తె. లా
చారుమృగాయ తేక్షణకు సంతస మిట్లు తలంచి చూడఁగన్. 20

క. పతిమాటకు మాఱాడక
సతతము విభునాజ్ఞ గొంచుఁ జరియించును దా
హితమతి జగముల నీనృప
సుత పరమపతివ్రతయని స్తుతియింప జనుల్. 21

క. జననీజనకులనైనను। మనమునఁ దలపోయ దెంతమాత్రంబైనన్
వనములఁ గష్టములొందెడు। దినములనారాజపుత్రి ధృతి పెంపొందన్.

వ. ఇట్లు పరమపతివ్రతాతిలకంబగు సుకన్యక యమందానందకందళితాంతరంగయై తనవరుండగు నబ్భార్గవుం జేరి పరమోపచారంబులు నిర్వర్తించుచు నొక్కనాఁ డంశుమంతుండు చరమగిరి శిఖరాగ్రంబునకుం జనిన వెనుక నధిపునకుఁ గందమూలాదు లారగింపం బెట్టి యాతండు భుజియించిన పిమ్మటఁ దద్భుక్తశేషంబును గుడిచి శయనించియున్న యా సాధు చరణంబులొత్తుచు 23

చ. నళినదళాక్షి (నాఁటి విజనస్థలిఁ దీక్ష్ణ)మనోజబాణసం
చలితమనోంబుజాతయయి సారెకు సారెకు వేడ్కమీఱఁ జ
క్కిలిగిలిఁ బెట్టి వేగ రతికేళికిఁ బైకొ(నఁ బోవుచుండుదున్)
జలజభవాన్వయాంబునిధిచంద్రుఁడు మానసవీధి నీక్రియన్. 24

వ. వితర్కించుకొనుచుండె. అదెట్లనిన 25

తే. ఏను ముదుసలివాఁడ. ఈయిందువదన
నూత్నయౌవనవైభవానూన గాన
మానశరశరభిన్నసంశోభితాంగి
అగుచు నిట్టులఁ బైకొ(న నరుగుదెంచె.) 26

వ. నేను నిరతోపవాసకృశీభూతాఖిలావయవుండ, నిర్జితేంద్రియుండ ననేకహాయనసంజీవితుండ నగుటం జేసి నవయౌవనయును బ్రౌఢయును నతిమనోహరరూపరేఖావిలాసయు నై మారు నాటువశరంబుంబోలు నీరాకుమారితోడ మదనకదనంబునఁ బెనంగ నశక్తుండ. ఎవ్వఁడేనియు సతీబుభుక్షువు విఫలంబుఁ జేసిన భ్రూణహత్యాదోషపీడితుండై తద్దోషవశంబునఁ గాలాంతరంబున దండధరకింకరులచేఁ గొంపోవంబడి యనేకవర్షంబులు నరకంబునఁ బడుఁ గావున నెబ్భంగి నిమ్ముదవతి యొదంగఁ గోర్కి తుదముట్టింతునో యని 27

తే. ఇట్లు చింతిల్లుచునె యమ్మునీశ్వరుండు
యుగ్మలికిఁ (గొంచెమును నుపయోగపడక)
అధివసించెను దాఁ గొన్ని హాయనములు
జనము 'వృద్ధస్య తరుణీ విషం' బనంగ. 28

క. పువ్వులు కానిమాసించెడు జవ్వనముం గలుగఁజేయు సద్వైద్యుఁడు నా
కెవ్విధి లభించునో యని యవ్వృద్ధమునీశుఁ డాత్మ నటు తలపోయున్.

శా. గ(ర్వం బింతయు లేక వర్తిలుచు) రాకాచంద్రబింబాస్య లా
యుర్వేద(జ్ఞత నొప్పునశ్వులు మహాహ్లాదోద్యోగంబుతో వచ్చి రా
దుర్వారోగ్రతపఃప్రభావు(ఁడును వృద్ధుండున్ మహాయోగియౌ
ఉర్వీదైవతతల్లజుం జ్యవను. ఏయుద్దేశమో ? ఏమిరో ?) 30

ఆ. ఇట్లు వేల్పువెజ్జులేతెంచి మౌనీంద్రు। చరణయుగ్మమునకు సాగి మ్రొక్కి
నిలిచియు(ండుటయును) నేర్పుమైనర్ఘ్యపాద్యాసనాదికంబులర్థినొసఁగి.

ఉ. అత్తఱి వారిఁ గాంచి ముదమారఁగ నమ్ముని(వర్యుఁ డాదితే
యో)త్తములార! మీరలిటకొప్పుగ వచ్చితి. రేఁ గృతార్థుఁడన్.
చిత్తము నుల్లసిల్లె. గృహసీమ పవిత్రితనొందె నంచుఁ దా
బత్తిమెయిన్ వచింప విని వా(రలు భూరి)ముదంతరంగులై. 32

క. సుచరిత్ర! మీరలీక్రియవచియింపఁగఁ దగినయంత వారమె కో! మే
మిచటం గుశలమె మీ కీకచజితఘన యొవ్వ? రేమికావలెమీకున్?

వ. అనతీయవలయు ననవుడు వారల కాద్యంతంబుఁ దెలిపి మఱియు
నిట్లనియె. 34

క. ఘనులార! వినుఁడు నే నీవనితామణితోడఁ గూడి వసుధాస్థలిలో
తనివిగఁ గ్రీడింపఁగ నేర్పనఁ జేయుఁడుమీరు నన్నుఁ బూర్ణవయస్కున్.

ఆ. నాదుముదిమి మాన్చి నవవయస్కునిగాఁగ
చేసినట్టులైన శీఘ్రముగను
యజ్ఞములను మీకు(హవిరంశ మిప్పింతు
చూచుచుండ నముచిసూదనుండు. 36

తే. దీనికిం బురుహూతాది దేవతలును
మునులు బ్రహ్మయు న)గుఁ డామురహరుండు
(ప్రతి యొనర్తురుగాక. నావ్రతిన)నెఱపి
సోమపానంబు గల్పింతుఁ జోద్యముగను. 37

క. కావున నాముదిమిని నీఁకఁ(బోవంగనొనర్చి దీనిభోగము వడయన్
పూవిల్తుసమునిగా ననుఁ గావింపుఁడు వెజ్జులార! కరుణామతులై.

వ. అనియిట్లనేక ప్రకారంబుల నా చ్యవనాభిధానపారికాంక్షి ప్రార్థింప వారలు
పరమప్రమోదసంభరితాంతరంగులును నాశ్చర్యాప్లుతమానసులునై కొండొక
తడవు నిశ్చేష్టితులై యేమియు ననకూరకుండి పదంపడి యత్తాపసేంద్రునిం గని
యిట్లని. ఓ మహాత్మా! భవద్వార్ధక్యం బపనయింప నొక్కయుపాయంబును
గంటి. మీఁక మాతోడ రావలయునని తత్పత్నిం దద్వనకాఱంబున డించి
యమ్మునివరుం దోడ్కొని తీర్థాభిముఖులై కొంతదూరంబు చనిచని యుండఁగ

మ. పాలుపొందం దిలకించి రప్పుడు యుతాంభోజాతకల్హారముల్
కలహంసాజినయోని చక్రపిక భృంగ క్రౌంచసంచారముల్

కలితోలూపి కుళీర కూర్మ తిమి నక్ర గ్రాహ శాలూరముల్
తిలకాశ్వత్థ రసాల సాల వటయుక్తీరమ్ముఁ గాసారముల్. 40

వ. ఇట్లు కనుంగొని యశ్వినీదేవత లత్తాపసేంద్రున కిట్లనిరి. 41

చ. ఘనులగు సిద్ధులిందు బహుకాలముక్రిందఁ గృపన్ సృజించి రీ
అనుపమమై తనర్చెడి జలాశయ. మిందవగాహనంబు నే
మనుజులు సేతురట్టి మతిమంతులు వృద్ధత(సంత్యజించి నూ
తనమగు యౌవనంబునను ధాత్రిని మ)ందు రనేకవర్షముల్. 42

వ. కావున నో మునీంద్రా! నీ వీసరోవరంబునఁ గ్రుంకుము. మీఁక జరామరణవర్జితుండవై యీసతిం గూడి సుఖంబు అనుభవింపంగలవాఁడవని చెప్పి తాము నదజ్జలస్పర్శనంబుఁ గావించి. రంత దుర్వ్యశ:పంకంబున మునుంగు దుర్జనుండు శ్రీహరి విమలనామోదకంబుల శుచియై యెట్లు దివ్యవిగ్రహుండై ప్రవర్తిల్లునో యట్లును స్వర్భానుముక్తాబ్జారుక్కులపగిదిని మఱియు ధూమవిరహిత వీతిహోత్రుని కరణిని సానదీఱిన రత్నరాజంబుంబలెను దన ముదిమిని వదలి మదనవిగ్రహుండై భార్గవుండు ప్రకాశించుచుండె. అయ్యశ్వినేయులును దొల్లింటికంటె వర్ణాలావణ్యంబుల నెసంగి - రిట్లు మువ్వురను వీరు వీరని కనుంగొను జనంబు తెలియంగరాని దివ్యతేజంబుల వెలుంగుచు మరల నాచ్యవనమునీంద్రు నాశ్రమంబుఁ బ్రవేశించి పర్ణశాలకడ కరుదెంచుడు నపు డప్పరమపతివ్రతయగు సుకన్యక భయభక్తిసంభ్రమంబులు మనంబునఁ బెనంగొన నమ్మువ్వురం గాంచి దండప్రణామంబు లాచరించి యందుఁ దన యధిపుం డెవ్వాఁడో యని సంశయవ్యాకులితచిత్తయై యశ్వుల నుద్దేశించి 43

చ. అనఘచరిత్రులార! నను నాఱడివెట్టక యిప్డు నావిభుం
డనుపమసత్యశీలుఁడు సురాసురసేవితపాదపద్ముఁడున్
మునిజనసత్తముండు ఘనపుణ్యగణోజ్జ్వలుఁ డెందుఁబోయె? నా
మనవి(ని వ్యర్థపుచ్చకయ)మానుషవిగ్రహులార! చెప్పుఁడీ. 44

తే. పతిరహితమైన సతి యేల? ప్రాయ మేల?
స్వర్గభోగంబు లేల? ఈజన్మ మేల?
సరవి నావిభుఁ డెందుండెఁ గరుణతోడ
చెప్పుఁ(డయలార)! అమ్మునిఁ జేరఁబోదు. 45

చ. కరుణ జనింప నిట్లని సుకన్యక వేడిన వేల్పువెజ్జుల
తరుణిని గాంచి వారని ముదంబుల నిట్లని. రో కుమారి! నీ
చరితము మెచ్చుకొంటి. మిఁకఁ జయ్యన నీవిభుఁగూడి సౌఖ్యముల్
పొరయుమటంచు వారు మునిపుంగవుఁ జూపిరి. చూపినన్ మదిన్.

రంగయ్యగారల నాభూమి చినప్పయ్యగారే కాఁబోలుఁ గ్రయించుకొనియెను. ఈయనయే యాయనపై నభియోగము తెచ్చెను. తన్మూలముననే తజ్జీవితాంతముఁ గరణీక మాయన చేయఁగూడదని ప్రభుత్వమువారు ప్రకటించిరి. పాతపాటమ్మ పోలేరమ్మల ప్రతిష్ఠావిషయములో రంగయ్య యటుపక్షముఁ జిన్నప్పయ్యమున్నగు తక్కినబ్రాహ్మణుల మందఱము నిటుపక్షము. విశ్వబ్రాహ్మణులు ప్రతిష్ఠించిన వెనుకఁ బాతపాటమ్మ పోలేరమ్మల పరిచర్యకు బ్రాహ్మణులము పో మానుకొంటిమి. కరణము కుంకుమబండికట్టి యూరేగించుచున్నాఁడు. ఐహికాముష్మికపద్ధతుల రెండింటను నహితకోటిప్రవిష్టుఁడైయున్న యారంగయ్యకడకే మరలఁ బ్రతిష్ఠయైనదాది పెదప్పయ్యతోఁ గలిగినభేదభావము పెరిఁగినకొలఁది సనసన్నగాఁ జినప్పయ్య చనఁగడఁగెను. తన కరణీకమునకే చ్యుతిగలుగునంతటి ఘనాపకారము గావించియున్నను బ్రతిపక్షకోటిలో ఫస్టుమెంబరైన పెదప్పయ్యను సాధించుటకుఁగా సెకండుమెంబరైన చినప్పయ్య రాకకు రంగయ్యమొదలగువార లంగీకరించిరి. అట్లు రహస్యముగాఁ గొన్నాళ్ళు చనిచని చివరకుఁ జినప్పయ్య గ్రామదేవతల జాతరలోఁ గరణము కట్టించిన కుంకుమబండి సారథ్యముతోఁ దత్పక్షీయగుచు సర్వులకును సాక్షాత్కరించెను. అప్పటినుండి పెదప్పయ్య చినప్పయ్యల విరోధము పెద్దదయ్యెను. ఈ యటు నిటు కాని కాలముననే కాఁబోలు నలంపల్లి మహాలక్ష్మ యంగశుద్ధిచేయఁబడి యప్పయ్యపై రేప్ కేసుదెచ్చుటయు నయ్యాపద తొలఁగఁ ద్రోసికొనుట కతఁడు చేయుయత్నము శీఘ్రసిద్ధిప్రదము కాకుండుటయు నది యెఱిఁగి యస్మద్భ్రాత వెంకటప్పయ్య యుసాహసాత్ముఁడయియే యరిగి వాయిదా వాయిదాకును దనఖర్చులు దాఁ బెట్టుకొనుచుఁ దిరిగి ప్రజలందఱు నెఱిఁగిన ఫిర్యాది ముద్దయిలకుఁ గల పరస్పరసంబంధము బహిరంగము గానీయక కాశీయాత్ర కావించెననియు శ్రీశైలము సేవించెననియు సద్బ్రాహ్మణుఁడనియు సాక్ష్యము చెప్పించి యెట్టకేల కయ్యభియోగమునుండి యాతని ధూతుంజేసి తోడ్కొనివచ్చెను. అంతవఱకు నట్లే చేసెను గాని రంగయ్యకు రథసారథియైనదాని రచ్చకెక్కించుట కిచ్చగించెను.

సుబ్బయ్యచేత దావా చేయించెను. భాగ మిప్పించెను. అట్లాచరించిన యాయనకు వాఁడు ననేకాపకారములు కావించెను. ప్రతిష్ఠాదికీర్తులలోఁ బ్రథముఁడే తానయ్యె 15 వత్సరములు స్వామికి వాగ్దత్తమైన భూమిని స్వయము ననుభవించెను. ముష్కకైంకర్యముతప్ప కూలికిఁ బేలగింజగూడఁ బెట్టకపోఁగా కత్తి వంచనలేకుండ సకలకైంకర్యములను వెలుపు నస్మద్భ్రాత యప్పయ్య నల్లరిచేయ నారంభించెను. తహశ్శీలుదారుగా వచ్చిన పిల్లలమఱ్ఱి సోమయాజులుగారి సముఖమునఁ దద్దోషము లేవియో నివేదించెను. స్వదోష మాయన సత్వరమ సవరించుకొని వీనిదోష మయ్యధికారికి విశదపఱచుటయుఁ బాప మాయన పట్టుబలవంతముపై 15 సంవత్సరములకుఁ జినప్పయ్య యినాము కివ్వన కధీనముచేసి పోయెను. అప్పటికి నర్చకునితో నర్ధభాగము నీకు నర్ధభాగము నాకు నని యాంతరంగికసంధాన మాచరించి చూచెనుగాని యుచట నావిత్తు లుడుకకపోయెను. పోవుఁగాక. ఇంతకు నెంత యయ్యెనాము ? రెండెకరములు నర. భ్రాత సుబ్బయ్యకు భాగముప్పెట్టవలసివచ్చిన

దెంత ? ఇంటఁ గాక పంటపలంతి నదియు రెండెకరములు. ఈ నాలుగైదెకరములు వర్షమైనను నలుబది యేఁబది యెకరముల ఫలవదిలకు సాయపడుఁడు కాఁగలిగెను. భ్రాత సుబ్బయ్యయుఁ బంచి యీవలసిన భవనమున నైనను బనికిరానివియు వశము గానివియు నైన యెకరములు దూలములు మొదలైన వేవి వదలెనో వాని యాయన యధీనము చేసికొనకమునుపే యనుకూలములైన కడ్డీలు తలుపులు ద్వారబంధముల దగ్గఱనుంచి తొలఁగఁదీసెను. అపథమో సుపథమో యట్లు యౌవనము వచ్చినదాది యవ్వాని స్థితి యర్థవంత మైపోయెను. అదృష్టము కలిసివచ్చెను. ప్రయోజకుఁడు గను భాగ్యవంతుఁడుగను బరిగణింపఁబడియెను. అర్ధాంగియు ననుకూలవతి యయ్యెను. సంతతియు సత్వరము కలిగెను. పోయినవాండ్రు పోయినను బుత్రు లిరువురును బుత్రి యొకర్తయుఁ బుడమిపై నిలువఁగలిగిరి. పుత్రు లిద్దఱును బ్రోడలై పాలుపారుటయు బాల్యముననే పరిణయములు జరుగనయ్యెను. కోడండ్రును గొలఁది కాలముననే కాఁపురమునకు వచ్చిరి. కాని యింతలోపలనే కాంత యంతరించెను.

అయినను దనయులు తనయంతవారలై యఖిలభరము నొదల వహించి విధేయులై వెలయుచున్న కతమున నంగనావియోగదుఃఖ మంతగాఁ బెట్టుకొనక యన్నింటను యథాపూర్వముగనే వ్యవహరించెను. భార్య ప్రసవించి పదిదినముల లోపలనే పంచత్వమొందుచు నేబిడ్డనో యెడబిడ్డనో తమ్మున కిమ్మని తాఁ జెప్పె నఁట. కాని చంటిబిడ్డను సంరక్షింపలేక యవనించుకొనుఁడు మీరని యాఁడుబిడ్డలు లేని యెవరికో యిచ్చివేసిరి. అది యెప్పుడో తుదముట్టినది. ఎడబిడ్డయు నేనువత్సరములలోపలిదే. అద్దానిఁగూడ నప్పయ్య యర్ధాంగీసహోదరున కర్పించుట కభిమతింపక మాతాతసహోదరుని మునిమనుమరాలి తనయునకు ధారవోసెను. మాతాత సహోదరుని మనుమఁడు జానపాటి లక్ష్మయ్య. ఆయన యాత్మజ లక్ష్మిదేవమ్మ. ఆమె నర్సారావుపేటలోని నీళ్ళచెఱువు పార్వతీశముచేఁ బరిణీత. కాని తన పదవ యేటనే కాఁబోలుఁ బెనిమిటి పరలోకమున కరుగుటుఁ దదాది తండ్రియింటనే యుండుచున్నది. ఉండుటయే కాదు. దండిదైన తత్కుటుంబమున కెల్లఁ దానే శేషించినది. అందువలననే యాలక్ష్మయ్య యాస్తికి హక్కుదారైనది. తదనంతరపు హక్కుదారు పెదతండ్రి మనుమఁడగు శేషయ్య. అతఁ డాత్మీయమగు హక్కునకు హానిలేదను నహంభావముతో ననుసరించి యుండక యవిధేయుఁడై ప్రవర్తిల్లుటయు నయ్యాస్తి యవ్వానికిఁ గాకుండఁజేయవలెనని కసిపట్టి లక్ష్మిదేవమ్మ మఱఁదిమనుమని నుసుపఁగడఁగెను. దత్తుచేసెను. ఉపనయనము నొనరించెను. పెంచి పెద్దఁజేసిన పిత్ర్యమంతయుఁ దద్దత్తునకు దఖలుపఱిచెను. కాని వాఁడు నేఁడెనిమిది యేండ్ల యీడువాఁడే. వానికే వలచినది చినప్పయ్య. నాలుగైదేండ్లది నంగన. అష్టవర్షవయస్కుఁ డల్లుఁడు. శ్రావణమాసము సతీవియోగము. భాద్రపదమాసమునఁ బట్టె పరిణయము. ఏల యింతకుక్కుర్తియన నింటిపక్క యిల్లు ఎనుబది యేండ్లది లక్ష్మిదేవమ్మ. ఒక్కకుటుంబము సునఁదగిన యుత్తమమైన యాస్తి. మైనరల్లునిపై మనమే మేనేజిమెంటు చేయుచుండవచ్చునని యాలోచించి కాఁబోలు నట్టియతిబాల్యవివాహ మాచరించెను. ఆలోచించినట్లే యంతయు నైతీరెను.

అల్లువియింటి యధికారము లొదల వైచికొని యయాస్తికెల్ల నాధారభూతయైన లక్ష్మీదేవమ్మనే లక్ష్యముచేయక యయ్యోపను లాచరించెను వ్యవహర్త్రి యయ్యు నాయమ వయసుచెల్లినదగుట వానికిఁ బ్రతిక్రియ పచరింపలేక పడియుండెను. పడియున్నకొలఁది బందుబూతులు తిట్టుచును బైఁబడి కొట్టఁబోవుచును బలుత్రిప్పలు పెట్టెను. అంత్యమున నామె తన యభ్యవహారాదికము తానే యమర్చుకొనలేక దత్తుఁడు కాకున్నను దత్తపుత్త్రునిచేతనే యెట్లో చేయించుకొని తంటాలు పడుచుండుటయు దానికిఁగూడ నోర్వక వాని నామెవశమం దుండకుండఁ జేసెను. చినప్పయ్యసెట్టి నిట్టిచిక్కులకుఁ దట్టుకొనలేక కట్టకడకు లక్ష్మీదేవమ్మ యాపెత్తండ్రి మనుమఁడైన శేషయ్య భార్య శశిరేఖచేతనే సంరక్షింపఁబడుటకు సమ్మతించి స్వార్జితమైన భూమి 4 ఎకరములు సమర్పించెను. దఖలుదస్తావేజు రిజిష్టరుగూడఁ జేయించిన పదపడి చినప్పయ్యయుఁ దనూజులును మరల నావృద్ధ మతి త్రిప్పి రద్దుచేయించుటయే కాక దత్తుని తండ్రిచేత దావా చేయించి యెట్టులైననేమి లక్ష్మీదేవమ్మ శశిరేఖ కిచ్చినభూమి లాగుకొనిరి. చినప్పయ్య యిట్లు బిడ్డలకందఱకుఁ బెండ్లిపేరంట్రములు చేసి కొంతకాలము కొడుకులు కోడండ్రతోఁ గాఁపురము చేయుట కాంచుటయే కాక మనుమలఁగూడఁ గనుగొని మనుగడ మంచిగనే నడపెను. వీనికిని నాకును శైశవమాది చత్వారింశత్సంవత్సరములపర్యంతము సఖ్యముతోఁ గొన్నాళ్ళును సమతతోఁ గొన్నాళులునే గడచెనుగాని శత్రుత్వ మెన్నఁడు లేదు. మనవాఁడు విద్వాంసుఁడను నభిమానము వానికి ఘనముగానే యుండెడిది. తన పెత్తనముగల తత్తద్ధనవంతులచే సమయము వచ్చినపుడు నాకు సత్కారములు గూడ జరిపించుచుండెడివాఁడు. స్వయముగాఁగూడఁ జాల గౌరవముఁ జూపి కాలామృతాదులలోఁగల శ్లోకమో శ్లోకార్థమో నాకడఁ జదివినందుకుఁ గృతజ్ఞతనే చూపెడివాఁడు. అట్టి కృతజ్ఞుఁ డంత్యమున కంత కృతఘ్నుఁ డైపోయెను. పదపడియైనను వీనికిని నాకును వచ్చిన పరిపంథిత ప్రత్యేకించి కాదు- భ్రాతృసంబంధము. పంటకుప్పలు తగులఁబెట్టుట మొదలగు పను లొనరింపఁబడినపుడు పరితాపపడి ప్రతిక్రియాచికీర్షవగు భ్రాంతితోఁ బర్యటించుచు వచ్చితిని. ఇపుడే యవి తగులఁబెట్టుట యూహింపకున్నను మునుకటి వెంకటరామయ్య వెళ్ళదమానవిషయమును బురస్కరించుకొని యు నేను అట్లు నిశ్చయించుటచే నేను నట్లనుచు వచ్చితిని. అటుపై వాఁడు నాపైని నత్యంతవిరోధముఁ బూని తన యెద్దొకటి చావ దాని కేను మందుపెట్టితినని తత్తజ్జనులతోఁ జెప్పఁదొడఁగెను. ఆయన ని ట్లనవచ్చునాయని యనినపెద్దలకు నన్ని ట్లనవచ్చునాయని యెన్నియో జవాబులు చెప్పెను. అపట్లు నాపై వీఁడు చూపిన యీ ధార్ష్ట్యము నా ధౌర్త్యము నా యౌద్ధత్యము నేమని చెప్పికొందును ! చరిత్రకనుక సత్యము వ్రాయక తప్పకవచ్చినది కాని సిగ్గులచేటు! కావున నీవిషయమును స్ఫురింపఁజేయు పద్యములు కొన్ని తత్కాలమున రచింపఁబడిన స్వర్ణకారవ్యవహారమున సందర్భానుసారముగాఁ జేర్చినవి చదువుదురుగాక యని క్రిందఁ బొందుపఱచుచున్నవాఁడను.

కం. విప్రులు వికర్మగతులై. రసాశ్లిష్టతనూనునీచులైరి మహాత్ముల్.
సువ్రథితమైన ధర్మం బప్రామాణికవిమర్శ నడవిం గలసెన్.

సీ. బ్రహ్మవిద్వేషంబు ప్రబలిపోయె జగాన.
కానఁగి రెల్లరున్ హ్మోసుపర్వ.
లర్థతత్పరులు ధర్మాధికారము నూని.
రై రూళ్ళఁ దీర్పరు లల్పమతులు.
దుష్టుల కందఱుం దోడ్పడఁజొచ్చిరి.
శిష్టులదెస కేరుఁ జేరరైరి.
కల్లలే జనరంజకంబులై రహింమించె.
జనవిరుద్ధం బయ్యె సత్యవాక్కు.
పిన్నపెద్దవివేకంబు సున్నయయ్యె.
గురువు దైవంబు ననుమాట మఱవఁబడియె.
నందియన నంది పందినాఁ బంది యయ్యె
పదుగు రొకగుంపుగం జేరి పలికినంత.

ఉ. కొంపలుగాల్పనీ పరులకుత్తుక లొత్తెదమంచుఁ జాటనీ
కెంపుఘటిల్ల నేత్రములఁ గేకలువేయుచు నొడ్లఁ దిట్టనీ
లంపులమారులై యధికలాభము లొందుచు సంచరింపనీ
తెంపువహింపనీ యెవరుఁ దీర్పఁగడంగరు తద్దురాత్ములన్.

చం. కుజనుని జోలి కేగఁ దమకొంపల నెక్కడ నిప్పువెట్టునో
గజిబిజిగా నటంచుఁ బ్రజ కాతరులై కర మేరికేని యా
కుజనుఁడు కీడుసేయఁ గనికూడ వచింపరు సాక్ష్యమక్కటా!
నిజ మింక నేడ నున్నయది? నీతిపరుల్ కడుఁ దక్కువైరిలన్.

ఉ. కల్లలువల్కిరో యొరులకాభుల నొత్తిరొ ముళ్లు విప్పిరో
పిల్లల నమ్మిరో మఱియు బీదజనంబు దివాలచేసిరో
అల్లరిపుచ్చిరో యెటో ధనార్జనసేయుటె ముఖ్యధర్మమం
చెల్లరు నేర్చుకొంగడఁగి. రీకలికాలమహత్త్వ మేమనన్?

రెండుమూడేండ్లు గండుమిగిలి యవాచ్యవచనములకును గూఢవిప్రియములకును గొంత నన్ను గుఱిచేసినను నీసారి బహిరంగమైన ప్రబలాపకారమునకుఁ బాత్రుని జేయకుండనే మరల మైత్రిగలపిన మావాని మన్నించుచు ననంతరవిషయమందుకొందును.